
16వ పేజీలో..


## బుద్ధవనం సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 1

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 02, జూన్ 2025 16 పేజీలు





యేండ్ల తరబడి నుంచి పేరుకుపోయిన భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టానికి అడుగులు వేసింది. పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో ఒక మండలాన్ని ఎంపిక చేసి భూ సమస్యలపై అధికార యంత్రాంగాన్ని ఒక టీం వర్క్‌గా గ్రామాల్లో పర్యటించి రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సదస్సుల్లో తీసుకున్న అర్జీలకు పరిష్కార మార్గం లభిస్తుండడంతో రైతుల నుంచి సానుకూలత వ్యక్తం అయ్యింది. దీంతో ఈ నెల 3 నుంచి 20 వరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని 71 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది.

**భువనగిరి, ప్రభాతవార్త :**

2 లో..

**భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు కదలనున్న రెవెన్యూశాఖ**

**ప్రత్యేక దృష్టి సారించిన రెవెన్యూ అదనపు కలెక్టర్**

**ప్రత్యేక షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

# ఆశలన్నీ.. భూ భారతిపైనే

యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మండలంగా ఆత్మకూరు (ఎం) మండలాన్ని ఎంపిక చేసి ఆ మండల పరిధిలోని 17 రెవెన్యూ గ్రామాల్లో మే 5 నుంచి 15 వరకు రెవెన్యూ న ద న ్స ల న ు నిర్వహించింది. ఈ సదస్సులో 128 అర్జీలు రాగా ... అందులో 64 ఆమోదం తెలపగా 52 తిరస్కరణకు గురయ్యాయి. మరో 12 పరిష్కరించే దిశలో ఉన్నాయి. ఇతర ధరఖాస్తుల కింద 648 అందగా అందులో ఒక ధరఖాస్తుగా పరిష్కరించగా 532 ధరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మరో 115 ధరఖాస్తులు పరిష్కరించే దిశలో ఉన్నాయి. అదే నల్గొండ జిల్లాలో నకిరేకల్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 1013 అర్జీలు అధికారులకు అందాయి. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 479, పెండింగ్ నొటేషన్ 51, డిజిటల్ సంతకం

## ఏటీఎంను కొల్లగొట్టిన దొంగలు

## రూ.19 లక్షల 66 వేలు చోరీ

**హుజూర్‌నగర్ టౌన్, జూన్ 1, ప్రభాతవార్త :**

హుజూర్‌నగర్ పట్టణంలో గుర్తు తెలియని దొంగలు ఎస్బిఐ ఏటీఎం లో అక్రమంగా జొరబడి 19లక్షల 66 వేలు దొంగిలించుకుపోయిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్సై జి ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు ఫార్చు నర్ కారులో వచ్చి ఆదివారం ఉదయం రెండున్నర గంటల సమయంలో గ్యాస్ కట్టర్లతో ఏటీఎం లాకర్ ను తెరిచి అందులో ఉంచిన రూ 19 లక్షల 66 వేల రూపాయలు కొల్లగొట్టారని తెలిపారు. ఈ దొంగతనానికి సంబం ధించి స్థానికులు, ఒక లారీ డ్రైవర్ తెలిపిన వివరాలు ప్రకారం నలుగురు వ్యక్తులు ఒక ఫార్చునర్ కార్ లో వచ్చి ఈ దొంగతనానికి పాల్పడినట్లు ప్రాథమికంగా సమాచారం అందిందని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ విషయంలో ఏటీఎం ఫైనాన్షియల్ సాఫ్ట్వేర్ అండ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన గంగాధర మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



2 లో..

# నేటి నుంచి జూనియర్ కళాశాలల ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట): జూనియర్ కళాశాలలకు వేసవి సెలవులు ముగిశాయి. వేసవి సెలవుల అనంతరం నేడు కళాశాలలు పున ప్రారంభం కాను న్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలతో పాటు మోడల్ స్కూల్స్, అప్ గ్రేడ్ అయిన కేజీబీవీ విద్యాలయాలు నేడు పున ప్రారంభమవుతాయి. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇక తరగతులకు హాజరుకావాలని లెక్చరర్లు సమాచారం పంపుతున్నారు. ప్రథమ సంవత్సరం లో అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయి. మొదటి విడత అడ్మిషన్స్‌మే 31న ముగిశాయి. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు రెండో విడత ప్రవేశాలకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించనున్నారు.

## అడ్మిషన్ల కోసం లెక్చరర్ల ప్రచారం

ఆగస్టు వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్య కోర్సుల ప్రవేశాలు కూడా కొనసాగుతాయి. అధిక శాతం విద్యార్థుల నమోదు లక్ష్యంగా ప్రభుత్వ కాలేజీల లెక్చరర్లు ప్రచారం చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ, బీసీ, ట్రైబల్, మైనార్టీ సంక్షేమ

**కొనసాగుతున్న ఇంటర్ ప్రవేశాలు**

**అధిక శాతం విద్యార్థుల నమోదుకు చర్యలు**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు**

## ప్రారంభానికి సిద్ధంగా యాదగిరీషుని భక్తుల అన్నప్రసాద భవనం

**భువనగిరి, జూన్ 1 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి భక్తులకు అన్నప్రసాదం అందించే పక్కా భవన నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా ఘనపవరం గ్రామానికి చెందిన మెగాస్టార్ అనంత కోటిరాజు కుటుంబం సుమారు 12 కోట్ల రూపాయలు వెచ్చించి అందమైన ఆకర్షణీయంగా ఉన్న సుందర విశాలమైన అన్నదాన భవనాన్ని శ్రీ స్వామివారికి బహుకరించి భక్తులకు సేవలు చేస్తూ తన భక్తిని చాటుకున్నారు. ఒకేసారి వెయ్యి మంది భక్తులు భోజనం చేసే విధంగా



16వ పేజీలో..

# నేటి నుంచి జూనియర్ కళాశాలలు ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి..)**

గురుకుల కాలేజీల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఆయా గురుకుల కాలేజీల్లో మరో వారం రోజుల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు నేడు కళాశాలలకు రానున్నారు. ఈ మేరకు గురుకులాల్లో పనిచేస్తున్న లెక్చరర్లు, హౌస్ మాస్టర్స్ విద్యార్థులకు ఫోన్లు చేస్తూ తరగతులకు హాజరు కావాలని కోరుతున్నారు. అదేవిధంగా మోడల్ స్కూల్స్ కూడా నేడు పున ప్రారంభం కానున్నాయి. మోడల్ స్కూల్స్‌లో కూడా ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. విద్యార్థుల నమోదు పెంచేందుకు లెక్చరర్లు కృషి చేస్తున్న నేపథ్యంలో అడ్మిషన్ల గడువు పెంచనున్నారు. ప్రభుత్వ కళాశాలల బలోపేతంపై ప్రభుత్వము దృష్టి సారించిన నేపథ్యంలో అధిక శాతం విద్యార్థులను చేర్పించేందుకు లెక్చరర్లు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఇక నేటి నుంచి రెండో విడత ప్రచారాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 34 కళాశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 8 జూనియర్ కాలేజీలు, నల్గొండ జిల్లాలో 15 జూనియర్ కాలేజీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు ప్రైవేటు, కళాశాలలు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లు ఒక విడత ప్రచారం ముగించారు. ఇక రెండో విడత ప్రచారం నేటి నుంచి చేపట్టనున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. మోడల్ స్కూల్స్ లో కూడా ఇంటర్మీడియట్ రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సుల ప్రవేశాలు కొనసాగుతున్నాయి. రెగ్యులర్ కోర్సులైన ఎంపీసీ, బైపిసి, హెచ్ ఈ సి, సిఇసి, ఎం ఇ సి తదితర కోర్సులతోపాటు వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయని విద్యార్థులు ఎక్కువ శాతం వృత్తి విద్యా కోర్సులలో చేరుతున్నారు. కోర్సులలో చేరడంతో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియపరుస్తున్నారు. కోర్సుల్లో చేరేలా చైతన్య పరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఒకవైపు ప్రభుత్వము మరోవైపు లెక్చరర్లు హాస్టల్ సౌకర్యము కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మధ్యాహ్నం భోజనం పథకం అమలుతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పిస్తే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో చేరే అవకాశం ఉంటుంది. ఈ దిశగా కూడా అధికారులు, లెక్చరర్స్ అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మార్చి 30 నుంచి వేసవి సెలవులు ప్రకటించారు. రెండు నెలలు వేసవి సెలవులు ఇచ్చారు. నేడు పున ప్రారంభం కానున్నాయి. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తయారు చేయాలని ప్రభుత్వం చేస్తున్న కృషి ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి. ఇక జూనియర్ కళాశాలలు పున ప్రారంభం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున జరుగుతున్న నేపథ్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 1952లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం దశలవారీగా కొనసాగింది. 1969 లో మరోసారి తెలంగాణ ఉద్యమము పెద్ద ఎత్తున కొనసాగింది. ఎంతోమంది ప్రాణ త్యాగాలను చేశారు. వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకోగలిగాము. తుది విడత తెలంగాణ ఉద్యమం 2011లో ఉవ్వెత్తున కొనసాగింది. సకల జనుల సమ్మె జరిగింది. ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీల విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. వివిధ శాఖల ఉద్యోగులు, రాజకీయ పక్షాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు తుది విడత తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. తుది విడత తెలంగాణ ఉద్యమం 2011 నుంచి 14 వరకు కొనసాగగా అప్పటి కేంద్ర ప్రభుత్వము యూపీఏ ప్రభుత్వము శ్రీకృష్ణ కమిషన్ వేసి తెలంగాణకు సంబంధించి అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపిన సంగతి తెలిసిందే. తుది విడత ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు ప్రాణ త్యాగాలను చేశారు. తెలంగాణ సాధన లక్ష్యంగా ఉద్యమించి అసువులు బాసారు. ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం ఎట్టకేలకు యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుకు అనుమతించింది. 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. భారతదేశ పటంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ కార్యక్రమం కావడంతో అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఆయా జిల్లాల మంత్రులు, కలెక్టర్లు ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఆయా జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో అతిథులు పోలీసుల గౌరవ వందనము స్వీకరిస్తారు. జాతీయ జెండాలను ఎగురవేస్తారు. ఆ తర్వాత ఉపన్యాసాలు చేస్తారు. స్టాల్స్ సందర్శన, వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించిన వారిని, స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా సన్మానించనున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాధనకు అమరులైన వారి త్యాగాలను గుర్తు చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత జరిగిన అభివృద్ధిని తెలియజేయనున్నారు. వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఆశలన్నీ భూభారతిపైనే

**(మొదటి పేజీ తరువాయి..)**

12, విస్తీర్ణం తేడాలో 66, పేర్లలో తప్పుల సవరణ 9, ప్రొబిటెట్ ల్యాండ్‌లు 4, అసైన్డ్ ల్యాండ్ 89, ఇనామ్ భూములు కింద 8, సక్సేషన్ కింద 29, భూ సేకరణ కింద 05, ఇతర సమస్యలు 235, భూ వర్గీకరణ కింద 26 చొప్పున ధరఖాస్తులు అందాయి. అలాగే సూర్యాపేట జిల్లాలో గరిడేపల్లి మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించి మే 05 నుంచి 12 వరకు ఆ మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 1690 ధరఖాస్తులను స్వీకరించారు. ఇందులో సాధాబైనామా కింద 130, అసైన్డ్ ల్యాండ్ కింద 196, సక్సేషన్ 69, ప్రొబిటెట్ ల్యాండ్ కింద 66, విస్తీర్ణంలో తేడాలు 73, డిజిటల్ సంతకం పెండింగ్‌లో 06, పేర్లలో తప్పుల సవరణ 07, పెండింగ్ మ్యుటేషన్ 26, మిస్సింగ్ సర్వే నెంబర్ కింద 731, ఇతర సమస్యల కింద 406 ధరఖాస్తులు ప్రజల నుంచి అందాయి. ఇందులో అనేక అర్జీలకు పరిష్కార మార్గం దిశగా రెవెన్యూ అధికారులు అడుగులు వేసారు. భూ భారతి చట్టంలో పరిష్కారానికి సాధ్యం కాని అర్జీలను తిరస్కరణకు గురయ్యారు. భూభారతికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని సూర్యాపేట, యాదాద్రిభువనగిరి, నల్గొండ జిల్లా పరిధిలో ఈ నెల 03 నుంచి 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో కసరత్తు చేస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ నెల 03, 04, 05, 06,09,10,11,12,13,16,17,18,19,20వ తేదీల్లో పైలెట్ ప్రాజెక్టు కింద గుర్తించిన 17 రెవెన్యూ గ్రామాలను మినహాయించి మిగిలిన 212 రెవెన్యూ గ్రామాలు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏ తేదీన ఏ రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేది జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడంతో పాటు జిల్లా మంత్రులకు సమగ్ర వివరాలను అందజేశారు. ఇదిలా ఉండగా ... ఈ రెవెన్యూ సదస్సులో మిస్సింగ్ సర్వే నెంబర్‌లు పెండింగ్ మ్యుటేషన్, డీఎస్ పెండింగ్, ఎక్స్‌టెంట్ కరెక్షన్, ల్యాండ్ నేచర్ క్లాసిఫికేషన్, ప్రొబిటెట్ ల్యాండ్ అసైన్డ్ ల్యాండ్, ఇనాం భూములు భూ సేకరణ కింద నెలకొన్న సమస్యలను ఈ భూభారతి సదస్సుల్లో పరిష్కరించే అవకాశంలో ఉన్నాయి. ఈ నెల 3 నుంచి ప్రారంభమయ్యే రెవెన్యూ సదస్సులపై ఉమ్మడి జిల్లా వ్యవసాయ రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు.

**-ప్రతి రెవెన్యూ సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు**

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి**

గ్రామాల్లోని భూ సమస్యలతో చెక్ పెట్టేందుకు భూభారతి చట్టంలో భాగంగా ఈ నెల 03 నుంచి జూన్ 20 వరకు జిల్లా పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రెవెన్యూ అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి పేర్కొన్నారు. కాస్రా పహాణీ ప్రకారం సర్వే నెంబర్‌లో ఉండాలని విస్తీర్ణం లోబడి ఉంటే సమస్యలను సత్వరమే పరిష్కరించే అవకాశం ఉందన్నారు. యేండ్ల తరబడి నుంచి పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాదా బైనామా కింద జిల్లా వ్యాప్తంగా వచ్చిన 15,999 ధరఖాస్తులను ఈ నెల 03 నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



# ప్రారంభానికి సిద్ధంగా యాదగిరీషుని భక్తుల అన్నప్రసాద భవనం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆధునికంగా భవన నిర్మాణం జరిగింది. దేవస్థానం కు సంబంధించిన సుమారు రెండు ఎకరాల స్థలంలో ఇట్టి అన్న ప్రసాద వితరణ కేంద్రం ఎంతో చక్కగా రూపుదిద్దుతుంది. సమీపంలో వాహనాల పార్కింగ్, గ్రీనరీ, జల ప్రసాదం ఏర్పాట్ల కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అన్న ప్రసాద భవనంలో 12 గదుల ఏర్పాటు జరగగా, సువిశాలంగా భక్తులు భోజనం చేసే హాలు నిర్మాణం జరగగా, కూర్చుని తినే విధంగా సీట్ల ఏర్పాటును దాతలు ప్రత్యేకంగా చేపట్టారు. అవసరమైన వస్తువులు కోల్డ్ స్టోరేజీలో ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక గది నిర్మాణం కూడా జరిగింది. పర్యవేక్షణ పరిశీలన కోసం దేవస్థానం అధికారులు ఉద్యోగుల కోసం కూడా ప్రత్యేక గదుల ఏర్పాటు ఈ భవనంలో జరిగింది. ప్రస్తుతం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి మలధారణ భక్తుల సన్నిదాన భవనంలో కొనసాగుతుంది. భవనంలో సర్దుబాటుతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఇబ్బందులు పడుతూ ఆలయ అధికారులు కొనసాగిస్తూ వస్తున్నారు. దాతల సహకారంతో నిర్మించిన శ్రీ సంత రుశ్యశృంగ అన్న ప్రసాద కేంద్రం పూర్తయి సంవత్సరం కావస్తున్నప్పటికీ పలు కారణాలవల్ల ప్రారంభం వాయిదా పడుతూ వస్తుంది. కాగా గత బ్రహ్మోత్సవాల సమయంలో, నరసింహ స్వామి జయంతి రోజున ప్రారంభించాలని చేసిన ప్రయత్నం విఫలమైంది. త్వరలోనే ఆధునిక అన్నప్రసాద కేంద్రం భవనం ప్రారంభంపై భక్తులకు అందుబాటులో రానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# భద్రాద్రి దేవస్థానంలో అన్యమత ప్రచారం

**-శేషవస్త్రాల విక్రయ కాంట్రాక్టర్‌పై ఈవో ఫిర్యాదు చేసిన భక్తులు**

**-విచారించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఈవో**

**-సదరు కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ**

భద్రాచలం, ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఓ కాంట్రాక్టర్ అన్యమత ప్రచారంలో ఉన్న కవర్‌లో శ్రీస్వామి వారి శేషవస్త్రాలను విక్రయిస్తుండడం పట్ల ఓ భక్తుడు అసహనం వ్యక్తం చేసి దేవస్థాన కార్య నిర్వహణాధికారికు ఫిర్యాదు చేశాడు. వివరాలలోకి వెళితే.... శ్రీస్వామి వారి శేషవస్త్రాలను భక్తులకు అమ్మేందుకు దేవస్థాన యంత్రాంగం టెండర్లను ఆహ్వానించగా హెచ్చు పాటదారుడిగా ఓ కాంట్రాక్టర్ పాడుకున్నాడు. దీంతో దేవస్థానం ఆవరణంలో శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయం పక్కన కౌంటర్‌ను ఏర్పాటు చేసి శ్రీస్వామి వారి శేషవస్త్రాలను అమ్ముతున్న క్రమంలో ఆ వస్త్రాలను క్రిస్టియన్ స్లోగన్ ఉన్న కవర్‌లో పెట్టి భక్తులకు విక్రయిస్తున్నాడు. ఆదివారం గుంటూరుకు జనార్ధన్ అనే భక్తుడు స్వామి వారి వస్త్రాలను కొనుగోలు చేయగా ఆ కవర్‌ను చూసి నిర్ఘాంతపోయాడు. కౌంటర్ వద్ద విక్రయిస్తున్న సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశాడు. వెంటనే దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయగా .. విచారించి చర్యలు తీసుకుంటానని సదరు భక్తుడికి హామీ ఇచ్చారు.

విచారించిన దేవస్థాన యంత్రాంగం సదరు కాంట్రాక్టర్ వద్ద ఉన్న కవర్ల బండిల్స్‌ను పరిశీలించారు. కేవలం ఒక బండిల్లో 2 కవర్లు మాత్రమే అన్యమతంకు చెందినవి ఉన్నాయని, అవి స్క్రాప్‌లో తీసుకున్నవిగా గుర్తించి సదరు కాంట్రాక్టర్ ఉద్దేశ్యపూర్వకంగా కానీ, ఎవరి ఒత్తిడితో కానీ చేసినట్లుగా లేదని గమనించారు.

వెంటనే కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్పందించి వారి వద్ద ఉన్న మొత్తం బండిల్స్‌ను సీజ్ చేసి సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకూడదని, రామభక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు

# జోరుగా బాండ్ పేపర్ల దందా

**-ఇష్టానుసారంగా స్టాంప్ వెండర్ల దోపిడీ**
**-పట్టించుకోని అధికారులు**
**-జేబులు గుల్ల చేసుకుంటున్న కస్టమర్లు**



*చింతపల్లి,1జూన్.ప్రభాతవార్త:*
ఒకప్పుడు తెల్ల కాగితాలమీద రాసుకున్న ఒప్పంద పత్రాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేవి. అదికాస్తా వ్యాపార రంగు పులుము కోవడంతో ప్రస్తుతం తెల్ల కాగితం స్థానంలో బాండ్ పేపర్లు వచ్చిచేరాయి.వాటి మీద ఒప్పంద పత్రాలు రాసుకుంటేనే చెల్లుబాటు అవుతుందనే స్థితికి రావడంతో బాండ్ పేపర్ల విక్రయాలు జోరుగా సాగుతోంది.ప్రభుత్వం స్టాంప్ వెండర్లకు మాత్రమే బాండ్ పేపర్లు విక్రయించే అవకాశం కల్పించింది.దీనిని ఆసరాగా చేసుకున్న వెండర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా ఇష్టానుసారంగా ధరలు పెంచి,కస్టమర్ల జేబులు గుల్ల చేసే కార్యానికి శ్రీకారం చుట్టారు.వివరాల్లోకి వెళితే...

చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జీరాక్స్ సెంటర్‌లో ఒక స్టాంప్ వెండర్ రూ.100 బాండ్ పేపర్‌ను రూ.150నుండి రూ.300వరకు విక్రయిస్తూ ప్రజలను అడ్డగోలుగా దోచుకుంటతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాండ్ పేపర్ అవసరం ఉన్న వ్యక్తులు అధికధరలు చెప్పినా గత్యంతరంలేక వారు చెప్పిన ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ వ్యవహారం కొనసాగు తున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని బాండ్ పేపర్ల విక్రయాలు రోజుకు వేలల్లో సాగుతోంది. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలతోపాటు వివిద అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ప్రస్తుతం బాండ్ పేపర్లు అవసరం ఉండటంతో భూములు, ప్లాట్లు, ఇళ్ల క్రయ విక్రయాలు జరగాలంటే ముందుగా బాండ్ పేపర్ కొనాలి. అడ్వాన్స్ ఇచ్చేటప్పుడు ఒసారి, అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు మరోసారి, చివరకు రిజిస్ట్రేషన్ చేసుకునేటప్పుడు కూడా ఈ బాండ్ పేపర్ కావాలి. ఇలా భూముల క్రయవిక్రయాలతోపాటు డబ్బులు అప్పుగా ఇచ్చేటప్పుడు కూడా బాండ్ పేపర్ మీద రాసుకుని సంతకాలు పెట్టించుకుని ఇస్తారు. తప్పని సరికావడంతో ఇదే అదునుగా భావించి స్టాంప్ వెండర్లు ధరలు పెంచి విక్రయిస్తున్నారని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లోని ప్రజలకు టియాప్‌పై అవగాహన లేకపోవడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొనుగోలు చేయకుండా స్టాంప్ వెండర్ల వద్ద కొనుగోలు చేయడంతో మోసపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అధిక ధరలకు బాండ్‌పేపర్‌లు విక్రయిస్తున్నవారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం అర్హులకే అందించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 1 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస పథకంను అర్హులకే అందించాలని ఓయు జెఏసి నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువ ఉండి రూ.2 లక్షలలోపు ఆదాయం ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు మాత్రమే రాజీవ్ యువవికాస పథకం అందించేందుకు అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా ఈ పథకాన్ని వితంతు మహిళలకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పథకం ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, అర్హులకే ఈ స్కీం అందించేలా, ఎంపిక చేసేలా చూడాలని కోరారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సంతోషంగా ఉన్నారు: సీతారాములు

*నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:*
ఇందిరమ్మ రాజ్యంలో పేదలు అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనాయని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన చెప్పారు. ఆదివారం అజయ్‌తండాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరిందని ఆయన చెప్పారు. వీలైనంత తొందరగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమ ంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు మామిడి వెంకన్న, తేజావత్ శివాజీ, ఇందిరమ్మ కమిటి సభ్యులు బాణోత్ బాలాజీ, తేజావత్ నరేష్, తేజావత్ బోడి, బాణోత్ పీకమ్మ, హౌజింగ్ ఏఇ లింగేశ్వర్, నవ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా బిజెపి ర్యాలీ



*కట్టంగూర్, జూన్ 1, ప్రభాతవార్త*
కట్టంగూరులో బిజెపి మండల అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో త్రివిధ దళాధిపతులకు మద్దతుగా ఆదివారం సాయంత్రం తిరంగా ర్యాలీ తీశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పులకరం శంకర్, పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ,ముడుసు బిక్షపతి, పాదూరి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బసవోజు వినోద్ , ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజు గౌడ్, బూత్ అధ్యక్షులు అంతటి రాజు, జూలూరి నాగరాజు, ముడుసు శంకర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన జరుపుల లక్ష్మితిరుపతి

*డిండి,జూన్ 1, ప్రభాతవార్త*



న్యూ ఢిల్లీలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ప్రత్యేక సమీక్షా సమావేశానికి హాజరైన ఆల్ ఇండియా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి కలిశారు. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని, మహిళ విభాగంలో చురుకైన పాత్ర పోషించారని లక్ష్మి ని రాహుల్ గాంధీ అభినందించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఉదయ్ చిబ్, ఇతర రాష్ట్రల యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### మాజీ సర్పంచ్ ఆంజనేయులు మృతి

*చిలుకూరు జూన్ 1 ప్రభాతవార్త*



చ్లిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకులు బుర ఆంజనేయులు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం వాకింగ్ వెళ్లి ఇంటికి వచ్చిన వెంటనే కుప్పకూలిపోయారు హాస్పటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆంజనేయులు మృతి పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మృతునికి నివాళులు అర్పించి ఆంజనేయులు మృతి బాధాకరమని టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని సంతాపం తెలియజేశారు అలాగే మండలంలోని వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## ఉద్యోగులు సమాజ సేవలో ముందుండాలి: డాక్టర్ నర్రా



*చిట్యాల రూరల్, జూన్ 02, ప్రభాతవార్త*
:ఉద్యోగులు బాధ్యతాయుతంగా సామాజిక సేవ చేయాలని జిల్లా ఆసుపత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ నర్రా గోపాల్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన వట్టిమర్తి ఉద్యోగుల సంఘం ఏడో వార్షికోత్సవ వేడుకలను నల్లగొండ చర్లపల్లిలోని అంజన్ శ్రీనేచర్ ఫార్క్ లో ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐక్యత, సహకారం, సేవ అనే లక్ష్యాలతో ఏర్పడిన వట్టిమర్తి ఉద్యోగుల సంఘం లక్ష్య సాధన దిశగా నడుస్తుండడం అభినందనీయం అన్నారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన ఆగ్రామానికి చెందిన నర్రా నరసింహారెడ్డి, నూతనంగా ఉద్యోగం సాధించిన పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల మృతి చెందిన తొలితరం కవి రావిరాల బుచ్చయ్య రచించిన విముక్తి పథంలో చైతన్య పతాక అనే పుస్తకాన్ని పరిచయం చేశారు. ఆసంఘం అధ్యక్షుడు నర్రా లవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వట్టిమర్తి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బూరుగు రమేష్, గౌరవ సలహాదారు ఎదుళ్ల అంజిరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, ఉపాధ్యక్షుడు మేడి రమేష్, మునుగోటి స్వామి, నర్రా రవీందర్ రెడ్డి, బూరుగు వెంకటేశ్వర్లు, నర్రా ప్రవీణ్ రెడ్డి, వీరమల్ల లింగస్వామి, అరుణ, మమత, శ్రీజ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో ఆవు మృతి

*కొండమల్లేపల్లి,జూన్.ప్రభాతవార్త:*



విద్యుత్‌ఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని దేవరోని తండాలో జరిగింది. బాధితుడు దేవరోనితండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ తన ఆవులను మేత మేపేటందకు ఇంటినుండి ఎాలంవద్దకు తీసుకెళుతుండగా,గ్రామంలో ఉన్న కెవి25 ట్రాన్స్‌ఫార్మర్‌వద్ద పచ్చగడ్డి ఉండటంతో ఒక ఆవు తినేటందుకు వెళ్లగా,ఎలాంటి భద్రత ఏర్పాట్లు లేకుండా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు ఆవుకు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడను ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ దుర్ఘటన జరిగిందని,విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సుమారు 70వేల రూపాయల విలువ చేసే తన ఆవు మృతిచెందిందని ఆవేధన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి,తనకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు.

# కుమారి ఆశయ సాధనకు కంకణ బాధ్యులు కావాలి : వెంకట్

మునగాల జూన్ 1 ప్రభాతవార్త

ములకలపల్లి కుమారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కంకణ బాధ్యులు కావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన బి. వెంకట్ మాట్లాడుతూ ములకలపల్లి కుమారి మరణం ప్రభుత్వ హత్య అని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం మూలంగా ఆ సంపదను దోచుకునేందుకు పెట్టుబడిదారులు చేస్తున్న వినాశనం లో భాగంగానే ప్రకృతి విధ్వంసం జరుగుతుందని దాని మూలంగా ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలంగానే ములకలపల్లి కుమారి మృతి చెందారని అన్నారు. ములకలపల్లి రాములు ను సిపిఎం పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి



సహకారం ఎంతో ఉందన్నారు. సిపిఎం నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త ములకలపల్లిరాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఒద్దికగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ, సహకారాలు అందించారని అన్నారు. భర్త పార్టీ పనిలో ఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లలను పెంచిపోషించిందని అన్నారు. అనంతరం ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళిఅర్పించారు. అంతకుముందు ములకలపల్లి కుమారి స్మృతి యార్థం సిపిఎం కొక్కిరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాటల సిడిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట రాములు,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు,మట్టిపల్లి సైదులు,కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పన పద్మ, జగన్, బొజ్జ చిన్న వెంకులు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు దొడ్డ వెంకటయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ఒక్కంతుల ప్రభాకర్, ఎం సి పి ఐ (యు) రాష్ట్ర నాయకులు వసు కుల మట్టయ్య, నాయకులు చందా చంద్రయ్య,జంపాల స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయడం విచారకరం



కోదాడ, జూన్ 1, ప్రభాతవార్త:

ఎక్కువ మంది తమ స్వార్థం కోసం దేవుడిని కుల, మతాలకు పరిమితం చేస్తూ ప్రజలకు బోధనలు చేయడం అత్యంత విచారకరం అని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం కాపుగల్లు గ్రామ శివారు సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. దేవుడు కుల, మతాలకు అతీతుడు అన్నారు. కలియుగంలో మతాలు ఏర్పడ్డాయని, లక్షల సంవత్సరాల క్రితమే భారతదేశంలోని ప్రజలు దేవుని జ్ఞానం తెలుసుకొని అర్థవంతంగా జీవించారన్నారు. కాలక్రమంలో ధర్మాల స్థానంలో అధర్మాలు వచ్చిచేరాయన్నారు. నేడు చాలా మంది తమ మతమే గొప్ప అని, తమ దేవుడే గొప్ప అని భావిస్తూ ఇతర మతాల వారి పట్ల ద్వేష భావాన్ని కలిగి ఉండడం దురదృష్టకరం అన్నారు. దేవుని జ్ఞానం ప్రజలకు తెలియాలనే సదుద్దేశ్యంతో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలకు వివరణ వ్రాయడంతో పాటు 100కి పైగా గ్రంథాలు రచించాడన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలు సత్యసమేతంగా దేవుని జ్ఞానాన్ని మనిషికి పరిచయం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పోటు వేంకటేశ్వర్లు , ముత్తవరపు శైలజ, చందన, వంగాల మహేష్, విజయ, జాస్తి శివరామకృష్ణ పాల్గొన్నారు

# జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధం

మునగాల జూన్1ప్రభాతవార్త

జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు మునగాల వ్యవసాయ అధికారి బుంగ. రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునగాల మండలానికి 60 కింటల జీలుగు విత్తనాలు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు కావలసిన రైతులు పాస్ పుస్తకం జిరాక్స్ దరఖాస్తు పాము ఆధార్ జిరాక్స్ అందించాలన్నారు. 50 శాతం సబ్సిడీపై 30 కేజీల బస్తా 2137.50 రూపాయలతో అందించనున్నట్లు తెలిపారు. కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యువత చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దు

మునగాల జూన్ 1 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలని ఆదివారం మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత భవిష్యత్‌పై దృష్టి సరించాలన్నారు.దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత అన్ని విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు.యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.యువకులు గంజాయి, మద్యం,జూదం వంటి చెడు వ్యసనాలకు,ఇతర చెడు మార్గాల వైపు మరల కుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి,తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. గ్రామానికి,జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్సై సూచించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారనిఅన్నారు.అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘవిద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు అన్నారు .వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు యువత పాటు పడాలని ఎస్సై తెలిపారు.

# కంఠమహేశ్వర స్వామి ఆలయానికి ఎన్నారై రవి విరాళం

అనంతగిరి జూన్ 01 ప్రభాత వార్త:

ఆధ్యాత్మిక చింతనతోనే మానవాళికి మనశ్శాంతి నెలకొంటుందని ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెల్లంకొండ రవి గౌడ్ అన్నారు.చిలుకూరు మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి అనంతగిరి మండలానికి చెందిన ఎన్నారై బెల్లంకొండ రవి రూ.15000 వేలు విరాళాన్ని చిలుకూరు గౌడ కుల పెద్దలు కొండా వెంకయ్య,కొండ సతీష్ లకు నగదును అందజేశారు. అనంతరం ఎన్నారై మాట్లాడుతూ చిలుకూరు గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తి భావం విరాజిల్లి తద్వారా సమాజ శాంతి స్థాపనకు దోహదపడుతుందన్నారు. మంచి మార్గంలో నడిచే వారికి దైవానుగ్రహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యులు మట్టపల్లి నరేష్, ఉయ్యాల



వీరయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

నడిగూడెం, జూన్ 1, ప్రభాతవార్త:

మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటలకు ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను సందర్భంగా గుర్తు చేసుకుంటారు. పండుగ వాతావరణం లో వేడుకలను జరపనున్నారు.

# దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జూన్ 1, ప్రభాతవార్త:

202526 విద్యా సంవత్సరానికి గా ను ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఆంగ్ల మాధ్యమం లో ఒకటో తరగతి(డే స్కాలర్) ఐదవ తరగతి(రెసిడెన్షియల్) కి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని దయానంద రాణి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి 1,50,000 రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల రూపాయలు వార్షిక ఆదాయం ఉండాలన్నారు. కుల, ఆదాయ, నివాస, పుట్టిన ధ్రువప్రాతాలతో పాటు రెండు పాస్ ఫోటోలతో మీ సేవ కేంద్రాల్లో ఈ నెల 16 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# సామాజిక కార్యకర్తకు పురస్కారం



నడిగూడెం, జూన్ 1, ప్రభాతవార్త:

నడిగూడానికి చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) కి ఆదివారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ చేతుల మీదుగా సామాజిక సేవా విభాగంలో అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఫౌండర్ శిరీషరెడ్డి, పలువురు టీవీ కళాకారులు, కవులు పాల్గొన్నారు. గోపయ్య మాట్లాడుతూ తాను స్వచ్ఛందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై ప్రచారానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఈ పురస్కారం తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# ఈపాస్ యంత్రాల అప్ డేట్

నడిగూడెం, జూన్ 1, ప్రభాతవార్త:

మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఈ మాసంలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఒకవైపు అధికారులు మరోవైపు డీలర్లు బియ్యం పంపిణీలో నిమగ్నమయ్యారు. మండలంలోని 15 గ్రామాలలో డీలర్లు ఈపాస్ యంత్రాలను అప్డేట్ చేసుకుంటున్నారు. తెలియకపోతే అధికారులను, పక్క డీలర్లను అడిగి తెలుసుకుంటున్నారు. ఒక్కొక్క కార్డు హోల్డర్ మూడుసార్లు వేలు ముద్రలు వేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఈ పాస్ యంత్రాలను డీలర్లు అప్డేట్ చేసుకుంటున్నారు. అప్డేట్ చేసుకున్న యంత్రాలతోనే నిబంధనల ప్రకారము బియ్యం పంపిణీ చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ పాస్ యంత్రాల్లో సాఫ్ట్వేర్ను అప్డేట్ చేశారు. పారదర్శకంగా బియ్యాన్ని పంపిణీ చేసే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తాసిల్దార్ కార్యాలయాల్లో డీలర్లకు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. జిల్లాలో 486 గ్రామాలలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. ఈ నెలాఖరు నాటికి మూడు నెలలకు సంబంధించి బియ్యం కార్డ్ హోల్డర్స్ కు అందజేయనున్నారు. ప్రభుత్వం ఈ పాస్ యంత్రాల్లో తాజాగా ప్రవేశపెట్టిన 3.2 వర్షన్ సాఫ్ట్వేర్ తో పలు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అధికారుల జవాబుదారితనం మరింత పెరిగేలా పొందుపరిచారు. తూకాల్లో కూడా అవకతవకలు చోటు చేసుకోకుండా ఈపాస్ యంత్రాలను తయారు చేశారు. దీంతో వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. మండలంలో బియ్యం పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది.

# బీబీనగర్ లో ఈనెల 8న రాష్ట్రస్థాయి మీడియా సదస్సు

బీబీనగర్, జూన్ 1 (ప్రభాతవార్త):యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల బ్రహ్మకుమారిస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ లో ఈ నెల 8న బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మీడియా సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ డైరెక్టర్లు బి.కె రాజ కుమారి,బి.కె సునీత లు ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సులో జాతీయ పాత్రికేయ నిపుణులు పాల్గొంటారని, సామాజిక శాంతి ఐక్యత లో మీడియా పాత్రపై చర్చ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మీడియా ప్రతినిధులకు వృత్తి నైపుణ్యాలు, ఒత్తిళ్లను సమర్థంగా ఎదుర్కొనే మెలకువలు, మానసిక, శారీరక ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై జాతీయస్థాయి పాత్రికేయ నిపుణులు శిక్షణ అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు ఎం. లక్ష్మణ్ హాజరవుతున్నారని తెలిపారు.



తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరవుతున్నారని మీడియా ప్రతినిధులు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని బ్రహ్మకుమారిస్ మీడియా ప్రతినిధి బి. కె. సరళ తెలిపారు. ఇండోర్ కు చెందిన కె. బి. టి. జర్నలిజం యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ మాన్సింగ్ పర్మార్, జాతీయ పత్రికల ప్రధాన సంపాదకులు దీన్ దయాల్ మిట్టల్, విశాల్ యాదవ్, ప్రియాంక కౌశల్ తదితరులు తమ అనుభవాలను, వృత్తి మెలకువలను పాత్రికేయులతో పంచుకొనున్నట్లు తెలిపారు. ప్రశాంతమైన ప్రకృతి పచ్చదనంతో నిండిన వాతావరణం లో ధ్యానంతో పాటు జర్నలిజం వృత్తికి ఉపయోగపడే శిక్షణ అందిస్తున్న ఈ సదస్సును పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలని తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు




## అమెరికా డల్లాస్ లో కేటీఆర్ ని కలిసిన గాదె అనిరుధ్ రెడ్డి

బీబీనగర్, జూన్ 1 (ప్రభాతవార్త):బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా అమెరికా డల్లాస్ లో వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును బీబీనగర్ చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి కుమారుడు గాదె అనిరుధ్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బాల్క సుమన్ లను కలిశారు.



# శాస్త్రీయ నృత్య కళలను భావితరాలకు అందజేయాలి

### ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శ

బీబీనగర్, జూన్ 1 (ప్రభాతవార్త):





మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల మహర్షి మోడల్ హైస్కూల్ ఆధ్వర్యంలో కూచిపూడి రిథమ్ సొసైటీ వ్యవస్థాపకులు నారమల్ల శివ ప్రసాద్ గురువులచే 40 రోజులుగా నిర్వహించిన కూచిపూడి డిప్లమా వేసవి సంగీత నృత్య శిక్షణ ముగింపు వేడుకలను సందర్భంగా విద్యార్థినిలు నిత్య ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించిన ప్రేక్షకులు పులకించిపోయారు. ఈ ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కొండూరు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ శాస్త్రీయ నృత్య కళలను భావితరాలకు అందజేయాలని అన్నారు. ఆధునిక కాలంలో శాస్త్రీయ కళలు మరుగున పడకుండా విద్యార్థులకు శాస్త్రీయ నృత్య కళలను పాఠశాలలో విద్యార్థులకు అనునిత్యం గురువులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరిగె సుదర్శన్, ముదిరాజ్ ఉపసర్పంచ్ కొండూరు వెంకటేష్ గౌడ్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండూరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా రేపాక లింగస్వామి, సహాయ కార్యదర్శిగా పెండెం రవీందర్

రామన్నపేట, జూన్ 1 (ప్రభాతవార్త)





మండలంలోని కొమ్మాయిగూడెం సిపిఐ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా రేపాక లింగస్వామి, సహాయ కార్యదర్శిగా పెండెం రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి. నర్సింహ్మ తెలిపారు. సిపిఐ పార్టీ కొమ్మాయిగూడెం గ్రామ 15 మహాసభ ఎర్ర రమేష్ ఆధ్వర్యంలో ఆకిటి శంకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ సిపిఐ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయవలసిన అవసరం ఉందని, ఎందరో సిపిఐ కమ్యూనిస్టు యోధుల ప్రాణ,జీవిత త్యాగాల మూలంగా సిపిఐ పార్టీ ప్రజలకు ఎన్నో ఉపయోగపడే సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిందని, సిపిఐ పార్టీ పార్లమెంటులో ప్రజలకు అవసరమైన ఉపాధి కల్పించే హక్కుకై కొట్లాడి నేడు అమలవుతున్న ఉపాధి హామీ పథకాన్ని సాధించిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రజాకార్లతో గెరిల్లా యుద్ధం చేసి 4000 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను సైతం అర్పించారని, కానీ నేడు తాము దేశభక్తులం అని చెప్పుకునే కొందరు మత విద్వేశాలు రెచ్చగొట్టి అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, నిజమైన దేశభక్తి అంటే ఏంటో కమ్యూనిస్టులంగా ఏనాడో నిరూపించామని, నిరూపిస్తూనే ఉన్నామని స్పష్టం చేశారు. ఈ మహాసభ లో కోశాధికారిగా ఎర్ర బిక్షపతితో పాటు 6 గురిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారని తెలియజేసారు, ఈ మహాసభలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రచ్చ యాదగిరి, రెబ్బను రాములు, ఆకిటి శంకర్, ఎర్ర కిరణ్, గిరుకల ఢిల్లిబాబు,ఎర్ర అండాలు, ఎర్ర.చక్రపాణి , కొత్త శ్యామ్, బండమీది కృష్ణయ్య, రుకుణమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# వంద రోజుల్లో మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరిస్తాం

భువనగిరి రూరల్ జూన్ 01 (ప్రభాతవార్త):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆదివారం మున్సిపల్ కమీషనర్ జి. రామలింగం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం 51 రకాల అభివృద్ధి పనులను జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు సదరు ఆక్టివిటీస్ నిర్వహించబడతాయని అందులో భాగంగా పారిశుధ్య నిర్వహణ పరణమైన పనులు, మురికి కాలువలు, నాళాలు, సోషల్ మీడియా క్యాంపెయిన్, తడి, పొడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాల, వాల్ పెయింటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించడం, స్వచ్ఛత కాంపిటీషన్స్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్స్, పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్స్, భువన్ సర్వే, ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రోడక్ట్ మేళా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు చేయుట, మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇప్పుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షి ంచుట, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట, లోతట్టు ప్రాంతాలు పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం, శిథిలావస్థలో



ఉన్న భవనాలను తొలగించడం, మురికి కాలువ, నాలాలపై మెష్ ఏర్పాటు చేయుట, జంక్షన్స్ అభివృద్ధి చేయుట, అనిమల్ బర్త్ కంట్రోల్ బర్త్ పై క్యాంపెయిన్ నిర్వహించటం, ఇంకుడు గుంతల నిర్మాణం చేయుట, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి చేయుట, వన మహోత్సవం నిర్వహించుట, ప్రొఫైలింగ్ ఆఫ్ వేస్ట్ పికర్స్, క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం మొదలగు పనులను పట్టణంలో అమలు చేయుటకు అధికారులకు, రిసోర్స్ పర్సన్ లకు దిశా నిర్దేశం చేశారు. వంద రోజుల ప్రణాళికలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు ఇందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## జిఎంపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్ జూన్ 01 (ప్రభాతవార్త) : జూన్ 4న చేపట్టిన గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం 4 వ సదస్సును జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ కోరారు. ఆదివారం భువనగిరి మండలంలోని తాజ్పూర్, అనంతారం, రామచంద్రపురం, పెంచుకల్ పహాడ్, రామకృష్ణాపురం, చందుపట్ల, వీరవెల్లి గ్రామాలలలోని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించి, మాట్లాడారు. భువనగిరి తాసిల్దార్ కార్యాలయం ముందు జూన్ 4 న టీఎన్ జీవో భవన్ కార్యాలయంలో జరిగే గొర్రెల మేకల పెంపకం దారుల ధర్నా సదస్సు జయప్రదం చేయాలని, గొర్రెల, మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సొసైటీ చైర్మన్లు జిఎన్పిఎస్ మండల అధ్యక్షులు దేవినూరి బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు డా ర్యాకల శ్రీనివాస్, రేఖల నరసింహ, సోమని నగేష్, బిట్టుకూరి మహేష్, గుల్లని సురేష్,జిట్ట నరసింహ, బాల్ద రవి, ఒగ్గు కుమార్, చిన్నాము బాలేశ్వర్, చిన్నం చంద్రమోళి, దయ్యాల మహేష్, తోటకూర అశోక్, రేగు మహేష్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.






# కొండాపురంలో తొలి ఆయిల్‌పామ్ పంట

**చండూరు రూరల్,1జూన్.ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గం, చండూరు మండలం కొండాపురం గ్రామపరిధిలోని ఆయిపామ్ రైతు కొత్తపల్లి నరసింహ(ప్రస్తుత సూర్యాపేట ఎస్పీ) 8 ఎకరాల ఆయిల్‌పామ్ తోటలో ఆదివారం మొదటి కోత ప్రారంభించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఉధ్యానశాఖ నల్లగొండ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటించారు. కాగా నేటికి మూడు సంవత్సరాల వయసుతో మొదటి పంట ప్రారంభం అయ్యింది. మొదటి కోతలోనే సుమారు 3టన్నుల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఉధ్యానశాఖవారి సలహాలు, సూచనల మేరకు మేలైన యాజమాన్య పద్ధతులు, డ్రిప్‌ద్వారా నీటి యాజమాన్యం పాటించి సేంద్రీయ ఎరువుల వినియోగంద్వారా మంచి దిగుబడులు వచ్చినందుకు వారు



సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటివసతి కలిగిన రైతులందరూ కూడా ఆయిల్‌పామ్ సాగు చేపట్టినట్లయితే మంచి లాభాలు పొందవచ్చన్నారు. ఎటువంటి మార్కెటింగ్ సమస్య ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదని, ప్రతి నెల పంట దిగుబడిని తీస్తూ, ప్రభుత్వ ఉద్యోగివలే నెలసరి ఆదాయం దాదాపు 30సంవత్సరం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా



ఉధ్యాన పట్టుపరిశ్రమశాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి, మునుగోడు నియోజకవర్గం ఉధ్యాన పట్టుపరిశ్రమల అధికారి రావుల విద్యాసాగర్, పతంజలి కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను, పతంజలి కంపెనీ చండూరు ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, రైతులు శ్రీను, శంకరమ్మ, లింగస్వామి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బడిబాట పూర్తయ్యాక సర్దుబాటు చేయాలి

## ...మారెడ్డి నారాయణరెడ్డి

**చింతపల్లి,1జూన్.ప్రభాతవార్త:** బడిబాట అనంతరం జూన్ నెలాఖరు తరువాతనే ఉపాధ్యాయుల సర్దుబాటుప్రక్రియను చేపట్టితే ప్రభుత్వ పాఠశాలకు మేలు జరుగుతుందని ప్రాథమిక పాఠశాల కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

అశాస్త్రీయమైన సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలిపివేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం సహకరించాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన సర్దుబాటు ఉత్తర్వులను సమీక్ష చేసి ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని క్షేత్రస్థాయిలో పాఠశాలల పరిస్థితులను పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలన్నారు. జూన్ 6వ తేదీనుండి మొదలయ్యే బడిబాటలో విద్యార్థుల



సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని, ఈ ముఖ్యమైన సమయంలో గత విద్యాసంవత్సరంలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటుచేయడం శ్రేయస్కరం కాదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు ప్రాథమి పాఠశాలలపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య 10కి ఒక టీచర్, 60వరకు ఇద్దరు టీచర్లు అనే నిబంధనతో ప్రాథమిక పాఠశాలలు ఏవిధంగా బలోపేతం చేయవచ్చో అధికారులే సూచించాలన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానేఉ ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లుగా భావించవలసి వస్తుందని, ప్రాథమిక పాఠశాలలకు సంఖ్యతో సంబంధం లేకుండా 50లోపు విద్యార్థులు ఉన్న స్కూలుకు ముగ్గురు ఉపాధ్యాయులను ,50నుండి 100వరకు ఉన్న స్కూల్స్‌కు 5గురు ఉపాధ్యాయులను కేటాయిస్తూ ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్‌ఎం పోస్టును మంజూరు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలకైనా, ప్రాథమిక పాఠశాలలకైనా ఒకే విధమైన విధివిధానాలు ఉండాలని, ప్రాథమిక పాఠశాలలపట్ల వివక్ష చూపేవిదంగా ఉండరాదని, ప్రాథమిక పాఠశాలలకు ఈ ఉత్తర్వుల అమలు ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**చండూరు,1జూన్.ప్రభాతవార్త:** చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుజావుద్దీన్, పల్లె వెంకన్న, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్థన్, నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బూతరాజు ఆంజనేయులు, మేకల వెంకన్న, రాములు, కడారి లక్ష్మణ్, సైదులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాజు, గండు వెంకట్‌గౌడ్, కారింగు రామ్మూర్తి, బొమ్మర యాదయ్య, కల్లెట్ల మారయ్య, ఎలక్షన్ జాన్‌రెడ్డి, భీమనపల్లి శేఖర్, పున్నా ధర్మేంద్ర, కట్ట భిక్షం, కృష్ణారెడ్డి, విష్ణువర్థన్‌రెడ్డి, పుల్లారెడ్డి, మేకల సాగర్, మహిళా నాయకులు పందిరి రాధ, కారింగు పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మర్రిగూడ,1జూన్.ప్రభాతవార్త:** సిఎం సహాయనిధిద్వారా అందే సాయం పేదలకు ఆపదకాలంలో వరంలా ఉపయోగ పడుతుందని నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరితానగేష్ అన్నారు. మండలంలోని నామాపురం గ్రామపంచాయతీకి చెందిన తోటకూరి మణికంఠకు .49,500, జనగాం కాటమయ్యకు 32,500 రూపాయల విలువగల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. మాజి ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవతో అనేకమందికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండలపార్టీ అధ్యక్షులు తోటకూరి శంకర్‌యాదవ్, భిక్షమయ్య, శ్రీను, భీమనపల్లి నర్సింహ, శంకర్, ముత్తయ్య, రాజు, నవీన్, లింగయ్య, ఎల్లయ్య, అచ్చయ్య, పార్టీకార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని నేలకొండపల్లి ఎంఇవో బి. చలపతిరావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని సత్యసాయి ధ్యాన మందిరం నందు స్థానిక భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయన శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసి ఘనంగా సన్మానించారు.

## మర్రిగూడలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మర్రిగూడ,1జూన్.ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్‌రావు తోసహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మర్రిగూడ,1జూన్.ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహంవద్ద మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటంపేట బాలయ్య, మాస చంద్రశేఖర్, పొనుగోటి శేఖర్, సత్తిరెడ్డి, సత్తయ్య, యాదయ్య, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## పుల్లెంలలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**చండూరు,1జూన్.ప్రభాతవార్త:** పుల్లెంల గ్రామశాఖ ఆధ్వర్యంలో మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పుల్లెంల గ్రామ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగాని చంద్రశేఖర్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు సీత యాదయ్య, వడ్డగాని రాఘవేందర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మందడి శంకర్‌రెడ్డి, గండు వెంకట్‌గౌడ్, బొడ్డు సత్తయ్య, ముక్కమల వెంకన్న, గంట సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చండూరు రూరల్,1జూన్.ప్రభాతవార్త:**



ఇడికూడ గ్రామానికి చెందిన గౌని అంజయ్య ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడగా, అతనికి అండగా, గ్రామ గౌడసంఘం నాయకుల ఆధ్వర్యంలో సేకరించిన రూ. 28,500 లను అంజయ్యకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పంతంగి వీరయ్య, పం తంగి రాములు, బోయపల్లి సంతోష్, పంతంగి గిరిగౌడ్, బోయపల్లి సురేష్, బోయపల్లి తిరుమలేష్, పంతంగి గణేష్, బోయపల్లి అశోక్, పంతంగి కిరణ్, కారింగు భిక్షమయ్య, గౌని శంకర్, సాయికుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం జన్మదిన వేడుకలు





**నకిరేకల్, ప్రభాతవార్త, జూన్ 01**

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో వేడుకగా వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేయడంతో పాటు బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ !! వికిగీ, ఆధ్వర్యంలో నిర్వహించిన తలసేమియా భాదితులకు కోసం రక్తదానం కార్యక్రమం నిర్వహించారు.. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా గత కొద్ది రోజులుగా నుండి ఎమ్మెల్యే తనయుడు వేముల విపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా జునిలీగిలితిఖీలీ కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.. అనంతరం అన్నదానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, నకిరేకల్ మండల అధ్యక్షులు ఏసు పాదం. కేతపల్లి మండల. అధ్యక్షులు కంప సాటి. శ్రీనివాస్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పలువురు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శాలిగౌరారం, ప్రభాతవార్త, జూన్0 1**

శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలోని 19992000 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందిఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు అయిన గంటా వెంకట్ రెడ్డి ,కందాల జానకి రెడ్డి , కనకాచారి , రవీందర్ , వేంకటాచారి , ఫౌజియా మేడం, శోభ మేడం, కోటయ్య . ఈ కార్యక్రమానికి హాజరై, వారు ఎంతో విలువైన అనుభవాలను మాతో పంచుకోవడం జరిగింది మరియు పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా శాలువా, మెమోంటో తో ఘనంగా సత్కరించాము, మరియు పూర్వ విద్యార్థులు అందరూ హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకోవడం జరుగుతుందిఈ కార్యక్రమంలో కుక్కడపు శ్రీనివాసు, బడేటి రవి, మద్రిపల్లి సింహాద్రి,పెద్ది సైదులు, సుంకరి సైదులు, కుక్కడపు రవీందర్, వలిశేటి సైదులు, వలిశేటి సంపత్, శ్రీరంగం రవి, తీరుపారి రాంమూర్తి, నిమ్మనగోటి వెంకన్న, తిప్పని సైదులు,అక్కలి వెంకన్న, పొడిచేటి నాగరాజు, మద్రిపల్లి సైదులు, జిలకర సైదులు, గద్దపాటి అయిలయ్య, గోదాసు సత్యనారాయణ, ఆకారపు సురేష్, రావుల అంతయ్య, తొగరపెల్లి యాదగిరి, అంకిరెడ్డి ఉమా మహేశ్వరి, వలిశేటి కవిత,కారె సునిత, నల్లపు అనూష,శనిగ శోభ, అయితగోని సైదమ్మ, పడిగిమర్రి శ్రీ వాణి, సుంకరి ఆండాలు,అబ్బగోని రేణుక, తవిటి సవిత, ప్రజ్ఞపురం ధనమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వేముల జన్మదినం వేడుకలు



**కట్టంగూర్, జూన్ 1, ప్రభాతవార్త**

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా కట్టంగూర్ మెయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. సందర్భంగా కట్టంగూరు మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ లు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే వీరేశం జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఐతగోని సైదులుగౌడ్ తలసేమియా భాదితులకు కోసం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కొండ లింగ స్వామి గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పుట్ట నరసింహారెడ్డి, గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మాజీ సర్పంచులు గడుసు శంకర్ రెడ్డి, అయితగోని నారాయణ, గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను, బెజవాడ సైదులు, పులిగిల్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, చెవుగోని సాయిలు, మిట్టపల్లి శివశంకర్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,దార బిక్షం, ముత్యాల లింగయ్య, బొడ్డుపల్లి సైదులు, అయితగోని నరసింహాగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్యగౌడ్, ఎర్ర వెంకన్న, సోమగాని రామకృష్ణ గౌడ్, గోపిక అంజన్ కుమార్, గుండు శేఖర్ గౌడ్, పోగుల చంద్రయ్యగౌడ్, బుచ్చాల వెంకన్నగౌడ్, కొంపెల్లి సైదులు, ఎరుకల శశి కుమార్ గౌడ్, చిక్కుల్ల లింగయ్య, కానుగు లింగయ్యగౌడ్, నిమ్మల ఉపేందర్ గౌడ్, చెరుకు సైదులు, కోమటి దశరథ, చెరుకు శ్రీను, అంతటి రామకృష్ణ, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, కొంపల్లి శ్రీకాంత్, సురేందర్, మద్దెల గణేష్ లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



**కట్టంగూర్, జూన్ 1, ప్రభాతవార్త**

శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకొని హాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఆయనను నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, కట్టంగూర్ టౌన్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, రేకల శీను, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు యర్కల లక్ష్మీ నారా యణగౌడ్, కట్టంగూర్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండారు ఆనంద్, ఊట్కూరు శ్రీను, కాపుగంటి గోపి, చిత్తలూరి లక్ష్మీ కాంత్ గౌడ్, రేకల నిరంజన్, ఐతగోని నరసింహ, ఇంద్రకంటి గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

**చిట్యాల రూరల్, జూన్ 01, ప్రభాతవార్త :**

ఈ నెల 3వ తేదీ నుంచి మండలంలో గ్రామాల వారీగా భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి. కృష్ణ తెలిపారు. 3వ తేదీన పెద్దకాపర్తి, వట్టిమర్తి, 4న ఏపూర్, వనిపాకల, 5న పేరేపల్లి, ఉరుమడ్ల, 6న చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల, 9న గుండ్రాంపల్లి, ఎలికట్టె, 10న సుంకెనపల్లి, నేరడ, 11న పిట్టంపల్లి, శివనేనిగూడెం, 12వ తేదీన వెలిమినేడు, చిట్యాలలో సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులు ఈసదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యలు తెలపాలని కోరారు.




## ఎమ్మెల్యే వేములకు రేషన్ డీలర్ల సంక్షేమ శుభాకాంక్షలు

**నకిరేకల్ . ప్రభాతవార్త .జూన్ 0 1**



నకిరేకల్ డివిజన్ మరియు ఃలీబి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో నకిరేకల్ ఃలీబి గోదాం వద్ద స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం జన్మదినం సందర్భంగా నకిరేకల్ కేతేపల్లి మరియు కట్టంగూర్ మండల రేషన్ డీలర్లు అందరూ కలిసి కేక్ కట్ చేసి లీలితి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపడం జరిగినది....ఇట్టి కార్యక్రమం లో నల్గొండ డివిజన్ అధ్యక్షులు పులిచింతల సత్తిరెడ్డి , నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చుపల్లి మునిందర్ రావు , నకిరేకల్ ఃలీబి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ జాఫర్ , ఃలీబి కార్యదర్శి పెరుమాళ్ళ మురళి ,నకిరేకల్ మండల కార్యదర్శి సకినాల శ్రీనివాస్ ,కట్టంగూర్ మండల అధ్యక్షులు బెల్లి సింహాద్రి , కేతేపల్లి మండల కార్యదర్శి వెంకటరెడ్డి ,మరియు రేషన్ డీలర్లు బిక్షమయ్య, కొంగర సైదులు, అక్కెనపల్లి సైదులు, చొక్కమ్మ, స్వామి, జిల్లా శ్రీనివాస్, రాయప్ప, శంకర్, రామలింగం మరియు తదితర రేషన్ డీలర్లు అందరూ పాల్గొనడం జరిగినది.

## వీరేశం వీరాభిమాని సైదులు గౌడ్ రక్తదానం

**కట్టంగూర్, జూన్ 1, ప్రభాతవార్త**



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వీరాభిమాని అయితగోని సైదులు గౌడ్ ఎమ్మెల్యే వీరేశం జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితుల కోసం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సైదులు గౌడ్ ను కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి శ్రీకాంత్ గౌడ్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కట్టంగూర్, జూన్ 1, ప్రభాతవార్త**



198687 ఎస్ఎస్సి బ్యాచ్ జెడ్పిహెచ్ఎస్ ఈదులూరు పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీంట్లో దాదాపుగా 40 సంవత్సరాల క్రితం విడిపోయిన తోటి విద్యార్థులను కలుసుకొని తమ యొక్క పాఠశాల అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వారికి పాఠాలను బోధించిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మేరెడ్డి రఘునందన్ రెడ్డి, షేక్ మదర్, మారే బోయిన వెంకటనారాయణ, మేకల సత్యం, బూరుగు లీల, పాటి సరిత తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రి దామోదరం రాజనర్సింహకు సన్మానం

*నల్లగొండ. ప్రభాతవార్త. జూన్ 1*

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అయిన తర్వాత తొలిసారిగా నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఎంఆర్పిఎస్, ఉపకులాల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను ఘనంగా సన్మానించారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగాటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మంత్రి దామోదరం రాజనర్సింహ , మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలకు బొకే అందజేసి శాలువాతో సన్మానించి ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో రాష్ట్రంలో మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ ఉపకులాలు, మాదిగ జేఏసీ నాయకులు పెరిక ఉమామహేశ్వర్ ,కత్తుల జగన్, కత్తుల తులసీదాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుబ్బ రూప అశోక్ సుందర్, తొలకొప్పుల గిరి, షణ్ముక్, భాషపాక హరికృష్ణ, పెరిక అంజి, నవీన్, హరి ప్రసాద్, కొప్పు అశోక్, నరేందర్, ఇరిగి ప్రసాద్, అశ్విని, అంజమ్మ, పోలేపల్లి రుద్ర తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 1:*

అనుముల మండలానికి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు పిఎసిఎస్ కొత్తపల్లి కేంద్రం నందు అందుబాటులో ఉన్నవని రైతులు తమ క్లస్టర్ పరిధి వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి పాసుబుక్, ఆధార్ జిరాక్స్ అందజేసి పర్మిట్ పొందాలని అనుమల మండల వ్యవసాయ అధికారి సరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు 54 క్వింటాళ్లు స్టాక్ ఉండగా 30 కేజీల బ్యాగు పూర్తి ధర 4,275 కాగా సబ్సిడీ ధర 2137, జనము 30 క్వింటాళ్ల స్టాక్ ఉండగా 40 కేల బ్యాగు పూర్తి ధర 5,020 ఉండగా సబ్సిడీ ధర 2,510 రూపాయలకు అందుబాటులో ఉన్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*బీబీనగర్, జూన్ 1 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని చైతన్య స్కూల్ 2009 2010 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ మహేష్ బాబు, గొరుకంటి మహేష్, పొట్ట వెంకటేష్, ఝాన్సీ, స్వర్ణలత, భార్గవి, మాధవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*నాగారం జూన్ 01ప్రభాత వార్త*

మునుగోడు నియోజక వర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఆయన నివాసం లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని బహూకరించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్కి శ్రీను కొంపెల్లి శ్రీనివాస్ మల్లెపాక ప్రవీణ్ నిమ్మల సోమలింగం అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పెద్దిరెడ్డి గణేష్ కు ఎన్టీఆర్ అవార్డు ప్రధానం

*సూర్యాపేట టౌన్, జూన్ 01, ప్రభాతవార్త:*



గత 3 దశాబ్దాలుగా మనం వికాస వేదిక ద్వారా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, తన స్వీయ రచన ద్వారా చేసిన సాహితీ సేవలకు గుర్తింపుగా సూర్యాపేటకు చెందిన సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ ఎన్టీఆర్ స్మారక అవార్డును అందుకున్నారు. విజయ వాడకు చెందిన ప్రముఖ సాహితి సాంస్కృతిక సంస్థ ఎక్సరే ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన తెలుగు రాష్ట్రాల ప్రముఖులకు ఎన్టీఆర్ స్మారక అవార్డులను ప్రధానం చేస్తుంది. అందులో భాగంగా శనివారం రాత్రి విజయవాడ లోని సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ఉత్సవాల్లో పెద్దిరెడ్డి గణేష్ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్నారు. ఎక్స్రే ప్రధాన సంపాదకులు కొల్లూరు అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తోపాటు పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా పెద్దిరెడ్డి గణేష్ చేసిన సేవలను కొనియాడారు. ఈ అవార్డుల కార్యక్రమంలో సూర్యాపేట కు చెందిన ప్రముఖులు, మిత్రులు గాలి శ్రీనివాస్ పిట్టల వెంకన్న, ఉప్పు శ్రీనివాస్, బొలి శెట్టి మధు కుమార్ తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకులు పటేల్ రమేష్ రెడ్డి డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం

*సూర్యాపేట టౌన్ జూన్ 01, ప్రభాతవార్త:*

ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం ప్రజల పక్షాన నిలిచే జన హృదయనేత రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ గిరి దుర్గం అభివృద్ధి డాక్టర్ డాక్టర్. ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పటేల్ రమేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సుమారు 1000 మంది పేద ప్రజల కు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. స్ప్రెడ్ ఇండియా సంస్థ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని సర్పంచ్ గా, కాంగ్రెస్ నాయకులు గా ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడని అన్నారు. రానున్న రోజుల్లో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్, నాయకులు గుణగంటి నాగరాజు, తమ్ముడు పాషా, ఉబేర్, మహమ్మద్ హబీబ్, తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ వార్త

## ఘనంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం వేడుక.

*నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 01నకిరేకల్*



శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం నియెజకవర్గ కేంద్రంలో వేడుకగా వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేయడంతో పాటు బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ !! విళీగీ। ఆధ్వర్యంలో నిర్వహించిన తలసేమియా భాదితులకు కోసం రక్తదానం కార్యక్రమం నిర్వహించారు.. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా గత కొద్ది రోజులుగా నుండి ఎమ్మెల్యే తనయుడు వేముల విపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా జునిలీగేలితిఖిలీ కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ పోటిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.. అనంతరం అన్నదానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక మున్సిపాలిటీ (చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ (చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, నకిరేకల్ మండల అధ్యక్షులు ఏసు పాదం. కేతపల్లి మండల. అధ్యక్షులు కంప సాటి. శ్రీనివాస్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పలువురు మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ లో ప్రథమ స్థానం సాధించిన ఆకాంక్ష విద్యార్థి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 1:*

హైదరాబాదులోని జింఖానా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్. పవన్ కుమార్ పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. ఆదివారం జింఖానా మైదానంలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 300 మీటర్లు పోటీలలో 33 జిల్లాలు పాల్గొనగా



ఉత్తమ ప్రతిభ కనబరిచి పవన్ కుమార్ ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా ఎమ్మెల్యేలు వేముల, కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల రూరల్, జూన్ 01, (ప్రభాతవార్త)** :చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆగ్రామంలోని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును స్థానిక నాయకులు కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. హ్యాపీ బర్త్ డే వీరన్న, రాజన్న అంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా పలువురు



మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యేలు వేముల వీరేశం, రాజగోపాల్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని, రాజకీయాల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని మనఃస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు, హాకీ శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు పండ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, చికిలమెట్ల సైదులు, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్దన్, నాయకులు జనపాల శ్రీను, ఉయ్యాల నరేష్, మేడబోయిన శ్రీను, మర్రి శ్రీకాంత్, ఎలిమినేటి హరిప్రసాద్, నడింపల్లి నర్సింహ, రూపని చంద్రయ్య, మందుగుల కుమార్, జనపాల జానయ్య, మర్రి సత్తయ్య, పెండల మీనయ్య, దోటి రాములు, గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా బంగారు మైసమ్మ జాతర

**అనంతగిరి జూన్ 01 (ప్రభాత వార్త):** మండల పరిధిలోని కొత్త,పాత గోల్ తండా గ్రామల్లోని ప్రజలు ఆదివారం బంగారు మైసమ్మ తల్లి జాతరను భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జరుపుకున్నారు.బానోత్ వంశస్థుల ఆధ్వర్యంలో జరిగిన జాతరకు భక్తులు అమ్మవారికి బోనం,నైవేద్యం,సాక సమర్పించి,ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. వాగు షా రెత్తింపే గీతాలు,డప్పువాయిద్యాలు,నృత్యాలు చేస్తూ బంగారు మైసమ్మ తల్లి జాతర పండుగ



పర్వదినాన్ని అత్యంతవైభవంగా జరుపుకున్నారు.అత్యంత వైభవంగా జరుపుకునే బంగారు మైసమ్మ తల్లి జాతరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మునుకు శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకుంటే సకల భాగ్యాలు కలుగుతాయని,సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయని ప్రజల ప్రగాఢ విశ్వాసంతో ఆరాధిస్తారన్నారు.ప్రజలు సుభిక్షంగా ఉండాలని అందరి పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.ఆయన వెంట గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు దేగ కొండయ్య పాత గోల్ తండ గ్రామ శాఖ భూక్య బాబు నాయక్ ,కొత్త గోల్ తండా గ్రామ శాఖ వేణు,నాయకులు నరేష్ పాల్గొన్నారు.

# ఆలయంలో విధుల పట్ల నిరక్ష్యం వహించిన సూపర్ వైజర్ సస్పెండ్

**యాదగిరిగుట్ట జూన్ 1 (ప్రభాతవార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సాధించిన ఆలయ ఈవో వెంకట్రావు స్వయంగా వివిధ విభాగములు తనిఖీ చేశారు భక్తుల రద్దీ సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొండ క్రింద లక్ష్మీ పుష్కరిలో నీరు పరిశుభ్రముగా లేకపోవడంతో నీరు



పచ్చగా ఉన్నందున విధుల పట్ల నిరక్ష్యం వహించిన అవుట్ సోర్సింగ్ సూపర్ వైజర్ ను విధుల నుండి సస్పెండ్ చేయమని సంబంధిత విభాగము అధికారిని ఆదేశించారు.. కొండక్రింద అద్దె గదులు తనిఖీ చేసి కొన్ని గదులలో ప్లాస్టరింగ్, వాటర్ లేకేజి సమస్యలు ఉండగా



వెంటనే ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి మారమ్మత్తులు చేయించవలసినదిగా ఆదేశించారుగోశాల తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు గోవులకు ఇచ్చే దానా, గోగ్రాసము నాణ్యత పరిశీలించారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 1 (ప్రభాతవార్త)** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం లక్ష్యమని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ప్రచారజాతా కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధనతోపాటు ఒత్తిడి లేని చదువులు, ప్రశాంతమైన క్రీడా మైదానంతో కూడిన వసతులు ఉంటాయన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతమే టిఎస్ యుటిఎఫ్ ధ్యేయమని, ప్రైవేట్ విద్యా వ్యాపారం విచ్చలవిడిగా మారి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల మాయలో తల్లిదండ్రులు, విద్యార్థులు పడవద్దన్నారు. మన ఊరి బడిలోనే పిల్లలను చేర్పించి, బడికి




అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తే తప్పనిసరిగా బడులు అభివృద్ధి చెంది అందుబాటులో విద్య లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు చెన్న సైదులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జహురే అలం,పొదిల సైదులు,మామిడి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్,రాష్ట్ర కమిటి సభ్యులు జెట్టి కమల,రాజశేఖర్‌రెడ్డి, వడ్లానపు రామకృష్ణ,చిరంజీవి, చిక్కుళ్ళ గోవిందు,స్రవంతి, రేణుక,నాగమణి,జ్యోతి,గోవింద శ్రీను, లక్ష్మీకాంత్, శ్రీమన్నా రాయణ, చంద్రశేఖర్,రేపాకుల రామకృష్ణ, నర్సయ్య, ప్రదీప్,వీరయ్య,వీరబాబు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు



**చిట్యాల, జూన్ 1, (ప్రభాతవార్త)** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ, వనమా వెంకటేశ్వర్లు, ఇబ్రహీం, బోడ స్వామి, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, బొబ్బల రామ్ రెడ్డి, కుక్కల మోహన్, సిలివేరు శేఖర్, సాగర్ల గోవర్ధన్, బూరుగు కృష్ణ తదితరులు ఉన్నారు. మాజీ ఎంపీటీసీ ఎద్దులపురీ కృష్ణ ఆధ్వర్యంలో వేముల వీరేశం చిత్రపటానికి పూలాభిషేకం నిర్వహించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీ పై సీఎం ప్రకటన చెయ్యాలి

**చిట్యాల, జూన్ 1, (ప్రభాతవార్త)** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల హామీల ఇచ్చిన వాగ్దానాలను ఎప్పటి వరకుఅమలు చేస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు.



తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఏళ్ల గడుస్తున్నా అది కార్యరూపం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ అమరవీర కుటుంబాలకు,ఉద్యమకారులకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుటుంబాలకు, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి కేసులు నమోదయి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్ర సాధకులుగా, పోరాట యోధులుగా గుర్తించి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేటట్లు రేపు జరిగే ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారులు తరపున డిమాండ్ చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే వేముల జన్మదిన వేడుకలు



**చిట్యాల రూరల్, జూన్ 01, (ప్రభాతవార్త) :** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల, గుండ్రాంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును స్థానిక నాయకులు కట్ చేసి పంచి పెట్టారు. హ్యాపీ బర్త్ డే వీరన్న అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేశారు. ప్రజల సంక్షేమమే తన సంక్షేమంగా భావించి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వేముల జీవితంలో మరెన్నో పుట్టిన రోజు వేడుకలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు.



ఆయా కార్యక్రమాలలో తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మీ నరసింహ, మలిదశ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, చెరుకు సైదులు, చికిలమెట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జన యే త్రీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మిర్యాలగూడ. జూన్ 1 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణ,పరిసర ప్రాంత ప్రజలకు ప్రముఖ సామాజికవేత్త, వైద్యులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనయే(త్రీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడీ రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నడకదారుల మైదాన సంఘం అసోసియేషన్, జనయత్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి వెంకటేశ్వర్లు లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ మునీర్ అమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనయే త్రీ ఫౌండేషన్ పలు సామాజిక కార్యక్రమాలతో పాటు అనుభవజ్ఞులైన వివిధ విభాగాలకు చెందిన వైద్యుల తో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చేపట్టిన విస్తృత సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన పలువురు ఫౌండేషన్ సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాలు విస్తరిస్తున్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అహ్మద్ మునీర్ షరీఫ్ మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు



చేసుకుని మంచి మందులు వాడితే జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చు అన్నారు. తక్కువ రుసుముతో థైరాయిడ్ టెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు డాక్టర్ బాలాజీ, తులసి రామ్, వైద్యాధికారులు తులసి రామ్, విజేందర్, రఫీ,నాగు నాయక్, వికాస్, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానవాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్, సత్యనారాయణ, నరేందర్ గౌడ్, చిన్న వెంకన్న, వద్దే రాజు, ఆది రెడ్డి, జానకిరామ్ రెడ్డి, కోడి రెక్క మల్లయ్య ఫౌండేషన్ సభ్యులు షాహిర్, రాఘవ, శ్రీనివాస్ రెడ్డి, రషీద్,నాగ రాజు, పాండు నాయక్, రవీందర్, వంశీ, జగన్ తదితరులున్నారు




## పేద ప్రజలకు అండ ఎర్ర జెండా

మిర్యాలగూడ. జూన్ 1 (ప్రభాతవార్త)



పేద ప్రజలకు అండ ఎర్ర జెండా అని సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కామ్రేడ్ కట్ట ఇదయ్య అధ్యక్షతన జరిగిన మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిపిఐ ఆవిర్భావమై 100 ఏండ్ల నుంచి పేద ప్రజల పక్షాన ప్రజా పోరాటాలు చేస్తోందన్నారు. గ్రామంలో పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లుల ద్వారా వచ్చే బూడిదను అరికట్టాలని డిమాండ్ చేశారు. మండల మహాసభ కు సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మట్టయ్య, శ్రీనివాస్, కోటేష్, జయంత్, భద్రమ్మ, ప్రమీల, లత, సుగుణ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ. జూన్ 1 (ప్రభాతవార్త)




పాలకులు మారిన విధానాలు మారటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని. రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడం లదని విమర్శించారు. దీని వలన పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందటం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. మహిళల కు ఇచ్చే మహాలక్ష్మి పథకం, పెంచుతామన్న ఆసరా పెన్షన్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, నిరుద్యోగ భృతి అమలు చేసి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య,అతిపెద్ద వ్యాపార రంగంగా విద్యా, వైద్య రంగాలను మార్చారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామపంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటితరంగా కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రాధాన తీయడం లేదని లిఫ్టుల ఇరిగేషన్ నిర్వహణ బాధ్యత చేపట్టడం లేదని, కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని దాని ఫలితంగా ప్రజల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోరెపల్లి సత్యనారాయణ రావు, లింగయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మాడుగుల పల్లి, జూన్ 1(ప్రభాత వార్త)



తోపు చర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 2016 17 లోని,పదవ తరగతి బ్యాచ్ ఘనంగా,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యను నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి అనుభవాలు తెలుసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆక ాంక్షి ంచారు.కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు చావల శ్రీనివాస్,ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,దయాకర్ రెడ్డి మట్టారెడ్డి,రామ కృష్ణ,రాము కృష్ణయ్య గౌస్ బేగ్, రమణ శ్రీనివాస్ రెడ్డి. విద్యార్థిని విద్యార్థులు ఆర్గనైజర్ లు గంగాధర్,గౌతమ్,సందీప్ సాయి శ్రీధర్, శివ నాగరాజు, మహేష్ అనిల్ నరేందర్,లు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే వీరేశం జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ. జూన్ 1 (ప్రభాతవార్త :

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలు ఆదివారం మాజీ కౌన్సిలర్ దైద సోం సుందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం, జిల్లా నాయకులు సంద్ర నాగరాజు తదితరుల సమక్షంలో కలిసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోం సుందర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సీనియర్ దళితఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే చేయంగా నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తూ తాను నమ్మిన సిద్ధాంతము,వ్యక్తుల కొరకు అవిశ్రాంతం పోరాటం చేస్తున్న ఆయన కాంగ్రెస్ పార్టీకి అవసరమన్నారు. నిస్వార్ధ ప్రజా నాయకుడిగా, నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్న వీరేశం లాంటి నాయకులను కాంగ్రెస్ పార్టీ గుర్తించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ వెన్నుదన్ను గా ఉండే మాదిగలకు గత కొన్ని ఏళ్లుగా తీవ్ర అన్యాయం జరుగుతుందని వారికి పార్టీ పదవులతో పాటు నియమిత పదవులు ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం భారీ అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దై ద వెంకటేష్, కృష్ణ, ఉబ్బపల్లి రవి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దైద శ్రీనివాస్, ఉ బ్బపల్లి శంకర్, గోపి, రేపూరి వీర ప్రతాప్, బొంగరాల కిరణ్, భాస్కర్, సైదులు తో పాటు దళిత సంఘాల రాష్ట్ర నాయకులు దైద దేవయ్య, సోములు,ఎల్లయ్య, మంద శీను, పెద్ద మాం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం. (ప్రభాతవార్త:



మండలంలోని చెనా ్నయి పాలెం గ్రా మా నికి చెందిన భా జపా బూత్ కమిటీ అధ్యక్షులు గంగుల లింగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆది వారం ఆయన కుట ుంబ ాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ యువసేన సభ్యులు పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పార్టీ జిల్లా నాయకులు కిలారి సైదయ్య, యువసేన అధ్యక్షులు కుంటి గొర్ల రాజశేఖర్ లు మాట్లాడుతూ బాధిత కుటుంబానికిపార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల దశరథ, పెద్ద బోయిన రాజు, గోవిందు నాయక్,వెంకటేశ్వర్లు, నాగరాజు, చిన్న సైదులు, శీను, సతీష్ తదితరులున్నారు.

## పది రోజుల పాటు జైలు జీవితం

మిర్యాలగూడ. జూన్ 1 (ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ప్రస్తుత 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానక ిరామ్ రెడ్డి లు తమదైన పాత్ర పోషించారు. నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆది వారం తమ అనుభవాలను పంచ ుకున్నారు. జేఏసీ పిలుపుమేరకు జరిపిన అన్ని బంద్ లు ఆందోళనల్లో పాల్గొన్నట్లు పేర్కొన్న శేఖర్ రెడ్డి జానకి రాం రెడ్డి లు లాఠీ దెబ్బలు, రబ్బర్ బుల్లెట్లను సైతం లెక్కచేయకుండా ట్యాంక్బండ్ పై జరిగిన మిలియన్ మార్చ్ లో పాల్గొన్నట్లు తెలిపారు. ఆందోళనకారులుగా పోలీసుల దృష్టిలో ఉన్న వీరిద్దరినీ 2010 లో అరెస్టు చేయగా పది రోజులపాటు జైలు జీవితం గడిపినట్లు పేర్కొన్నారు. జైలు నుండి విడుదలైన అనంతరం తెలంగాణ ఆవిర్భావమ్ వరకు అన్ని నిరసనల్లో పాల్గొని తమ ఆకాంక్ష చాటడం మరిచిపోలేని అనుభూతినిస్తుందన్నారు.





# హుజూర్‌నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు

♦ నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గుండు వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్ టౌన్, జూన్1, ప్రభాతవార్త:

హుజూర్‌నగర్ సిపిఐ పట్టణ సమితి సమావేశం ఆదివారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐపార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరై ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సిపిఐ పార్టీ పట్టణ కమిటీ ఎన్నికను





ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం సిపిఐ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తున్న గుండు వెంక టేశ్వర్లు మరో మారు ఏకగ్రీవంగా ఎన్నికై వరుసగా 4వ సారి కార్యదర్శిగా పదవి చేపట్టిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అలాగే సిపిఐ పార్టీ పట్టణ కమిటీ సహాయ కార్యదర్శులుగా సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య లతో పాటు 14 మంది కార్యవర్గ సభ్యుల తోపాటు 34 మంది పట్టణ కౌన్సిల్ సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 4వ సారి సిపిఐ పట్టణ కార్యదర్శి గా ఎన్నికైన గుండు వెంకటేశ్వర్లు కు పలువురు సిపిఐ నాయకులు వివిధ పార్టీల నాయకులు, ఆయన సన్నిహితులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు

♦ భారత వరిపరిశోధన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్. పద్మావతి,మానస



నేరేడుచర్ల,జూన్ 1, ప్రభాతవార్త:

ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని భారత వరి పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు సిహెచ్ పద్మావతి, మానస లు పేర్కొన్నారు.వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలం లోని మేడారం గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు లో మాట్లాడుతూ పంటఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా సరైన మోతాదులో మాత్రమే ఎరువులు, మందులు వినియోగించాలని సూచించారు. నేరుగా విత్తే వరి సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతికపరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా దిగుబడి పెరుగుతందని,తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ సదస్సులో గడ్డిపల్లి కృషివిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త కిరణ్, భారతీయ వరి పరిశోధన శాస్త్రవేత్త కవిరాజు, ఏఫోఖో ఫీల్డ్ ఆఫీసర్ షరత్, మండల వ్యవసాయ అధికారి జావేద్ రైతులు పాల్గొన్నారు.

## గద్దర్ ను అవమానపరిచే విధంగా సినీ అవార్డుల ఎంపిక

○రజాకార్,పుష్ప2 సినిమాకు అవార్డులు ఇవ్వడం సరికాదు -బీసీహక్కుల సాధనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనుంజయనాయుడు



నేరేడుచర్ల, జూన్ 1, ప్రభాతవార్త:

గద్దర్ ను అవమానపరిచే విధంగా సినీఅవార్డుల ఎంపిక జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు ఆరోపించారు. ఆయన ఆదివారం స్థానిక శ్రీకాంత్‌చారి భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విద్వేషం విరజిమ్మిన సినిమాలకు గద్దర్ అవార్డులు ఇవ్వడం సరికాదని అన్నారు. అడవితల్లి కోసం తన ఆట, పాటను అంకితం చేసిన మహనీయుడు గద్దర్ అని అలాంటి ఆయన పేరిట ఏర్పాటు చేసిన స్మారకఅవార్డు ను అడవిని ధ్వంసం చేసే ఎర్రచందనం పాత్రకు ఇవ్వడం గద్దర్ నూ అవమానించడమేనన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి అవమానపరిచిన రజాకర్ చిత్రానికి ఉత్తమ వారసత్వ సినిమా అవార్డు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. భూమి, భుక్తి, విముక్తికోసం పోరాటం చేసి పదిలక్షల ఏకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లీం మధ్య మతపరమైన యుద్ధంగా రంగు పూసిన చరిత్ర హీనమైన సినిమాకు అవార్డు ఇవ్వడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈసమావేశంలో బీసీ హక్కుల సాధనసమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు తీరుతో కార్మికులకు దూరమవుతున్న సంక్షేమపథకాలు



హుజూర్‌నగర్ టౌన్,జూన్ 1, ప్రభాతవార్త:

కార్మికుల సంక్షేమం కొరకు ఏర్పడిన వెల్ఫేర్ బోర్డులో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన నూతన విధి విధానాలతో కార్మికులకు సంక్షేమ పథకాలను దూరం అవుతున్నారని సిఐటియు భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం లో కార్మిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో కార్మిక సంక్షేమ కార్యాలయము లో 3 వేలకు పైగా పెండింగ్‌క్లైమ్ లు ఉన్న పరిష్కరించడంలో అధికారు లు నిర్లక్ష్యంవహిస్తున్నారని ఆరోపించారు. సంక్షేమబోర్డు లో ఉన్న సభ్యులు రెన్యువల్ చేసుకోవాలన్న కొత్త కార్డు పొందాలన్న సైట్ పనిచేయకపోవడంతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అంతేకాకుండా కార్మికుల రెన్యువల్ 12 నెలలు దాటితే బోర్డు నుండి సభ్యత్వం తొలగిస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అధికారులను కలిసేందుకు కార్యాలయంకు వెళితే అధికా రులు అందుబాటులో ఉండటం లేదన్నారు.తక్షణమే ప్రభుత్వం వెల్ఫేర్‌బోర్డు లో జరుగుతున్న నెలకొన్న సమస్యల పై కార్మిక ప్రాంతాలలో సదస్సుల నిర్వహించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లాలో కార్మికసంక్షేమ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య,పట్టణ ప్రధానకార్యదర్శి కొమరరాజు, కోశాధికారి కంచుపాటి రాంబాబు, ఉపాధ్యక్షులు ఉప్పతల వెంకన్న, కడియం మల్లేష్ ,వీరస్వామి, కస్తాల శాంతయ్య,కర్నె నాగయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, దుండిగల మల్లేష్, శ్రీను, రమేష్, వెంకటేశ్వర్లు, ప్రసాదు, జానీ, సుశీల సైదాబీ తదితరు పాల్గొన్నారు.

## దోస్త్ తొలివిడతలో అడ్మిషన్ పొందిన విద్యార్థినుల సెల్ఫ్ రిపోర్టింగ్ చివరి తేదీ జూన్ 6

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 1 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల(స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో దోస్త్ 2025 డిగ్రీ అడ్మిషన్స్ కు సంబంధించి మొదటి విడతలో సీటు పొందిన ప్రతి ఒక్క విద్యార్థిని జూన్ 6వ తారీకు లోపు విధిగా సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ బి చంద్రమోళి కోరారు.రెండవ విడతలో అప్లై చేసుకోవాలనుకునే వారికి చివరి తేదీ 8 జూన్ అని తెలిపారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులు డిగ్రీలో అడ్మిషన్ పొందాలి అంటే తప్పనిసరిగా దోస్తు ద్వారానే అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా సూచించారు.పింగిళి ప్రభుత్వ కళాశాల (అటానమస్) ముఖ్యంగా రాష్ట్రంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాలలో పింగిళి కళాశాల ఒకటని, ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉండే కొత్త కోర్స్ లను కూడా ఈ సంవత్సరం కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.కళాశాలలో అన్ని అర్హతలు ఉన్నటువంటి అధ్యాపకులచే బోధన జరుగుతుందని మరియు ఎన్ సి సి, స్పోర్ట్స్ ఎన్ యస్ యస్ మొదలగు అన్ని రంగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థినులకు నైపుణ్యాలను నేర్పించడం కళాశాల యొక్కా ముఖ్య ఉద్దేశం. కాబట్టి ఇంటర్ పాస్ అయినా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## ఈనెల 3 నుంచి 18వరకు భూభారతి రెవిన్యూ సదస్సులు

నేరేడుచర్ల, జూన్1, ప్రభాతవార్త:

ఈనెల 3 నుంచి 18 వరకు నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల్లో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తాహసీల్దార్ సురిగి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3న బోడల్‌దిన్న (గ్రామ పంచాయతీలో),4న యల్లారం (గ్రామ పంచాయతీలో),5న జానల్‌దిన్నె, వైకుంఠపురం (జానలదిన్నె ప్రాథమిక పాఠశాలలో)6న దాచారం, శ్రీరాంనగర్ (దాచారం ప్రాథమిక పాఠశాలలో), 9న ఫత్తెపురం(ప్రాథమిక పాఠశాల), 10న మేడారం, బక్కయ్యగూడెం (మేడారం గ్రామపంచాయతీలో),11న చిల్లేపల్లి, చింతకుంట్ల, (చిల్లేపల్లి గ్రామపంచాయతీ లో)12న పెంచికల్‌దిన్నె, కల్వలదిన్నె, తెలగరామయ్య గూడెం (పెంచికల్‌దిన్నె గ్రామపంచాయతీలో),13న సోమారం, బూర్గులతండా (సోమారం గ్రామపంచాయతీ లో), 16న కల్లూరు, ముకుందాపురం, లాల్ లక్ష్మీపురం (కల్లూరు రైతువేదికలో), 17న నేరేడుచర్ల, రాంపురం, కమలా నగర్,శాంతినగర్,బట్టవానికుంట,పాతనేరేడుచర్ల( తాహసీల్దార్ కార్యాలయంలో),18నదిర్శించర్ల,కందులవారిగూడెం,ఇంజంవారిగూడెం,పీర్ సాహెబ్‌గూడెం,కోటయ్యగూడెం,రోళ్లవారిగూడెం,తోకలవారిగూడెం, నర్సయ్యగూడెం, జగనాతండ, ముసివొడ్డు తండా(దిర్శించర్ల రైతువేదికలో) రెవిన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## బాపూజీని జాతిపితగా ప్రకటించాలి



*పరకాల జూన్ 1 (ప్రభాత వార్త)*

తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అన్ని తానై ముందు నిలిచిన నికార్సైన తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలని పరకాల పోప అధ్యక్షుడు డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణ ఉన్నంతవరకు పోరాడిన బాపూజీని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జాతిపితగా గౌరవించాలని ఆయన కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బాపూజీ భావజాల వ్యాప్తి కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించాలని ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం పరకాలలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పోస్టర్లు కరపత్రాలను డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ మెండు. రవీందర్ అధ్యక్షత వహించారు. డాక్టర్ రాజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, ఆ తర్వాత హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో ముందు నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తెలంగాణ వాది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణం ఉన్నంతవరకు పోరాడి తన ఇంటిని ఆస్తులను ఉద్యమానికి త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు ప్రభుత్వం ఆయనను గుర్తించి అధికారికంగా తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కోరారు. కంద్ర ప్రభుత్వం బాపూజీకి భారతరత్న ప్రకటించాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని దయాకర్, దాసరి బిక్షపతి, రాచర్ల అశోక్ తౌటమ్ మధుసూదన్, చిదురాల దేవేందర్, దుంపేటి నాగరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు మెరుగు శ్రీనివాస్, దార్న కుమారస్వామి, ఆడెపు కుమారస్వామి, పెగడ సంపత్, చల్లా లక్ష్మణ్, శాయంపేట పద్మశాలి సంఘం నాయకుడు బింగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పాడి రైతుల బిల్లులు ఇప్పించండి..

**మదర్ డైరీ పాడి రైతుల మూడు నెలల పాల బిల్లులు వెంటనే విడుదల చేయాలి: బిఆర్ఎస్ నేత కల్లూరి**

*ఆలేరు జూన్ 1 (ప్రభాతవార్త)*

మదర్ డైరీ (నార్ముల్)లో పాలు పోస్తున్న రైతులకు గత మూడు నెలల నుంచి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేత కల్లూరి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మదర్ మాజీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి తో కలిసి ఆదివారం ఆలేరు పాల శీతలీకరణ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా పరిధిలోని మదర్ డైరీ కి పాలు పోస్తున్న వేల మంది రైతులకు గత మూడు నెలల నుంచి బిల్లులు ఇవ్వకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు ఇవ్వాల్సి ఉండగా మూడు నెలలుగా ఇవ్వకుండా మదర్ డైరీ చైర్మన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఈనెల 6న ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున పాడి రైతులు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని కోరారు. జిల్లాకు వచ్చేనాటికి మదర్ డైరీ నుంచి రైతులకు రైతులకు మూడు నెలలపాటు రావలసిన బకాయి పాల బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో మదర్ డైరీ అభివృద్ధి పురోగతిలో దూసుకెళ్లిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివాలా దిశగా ప్రయాణం చేస్తుందన్నారు. మదర్ డైరీ అనాలోచిత నిర్ణయాలు పాడి రైతు వ్యతిరేక నిర్ణయాలే ఇందుకు కారణమన్నారు. పాలన చేతకాకుంటే దిగిపోవాలని రైతులే డైరీని నడుపుకుంటారని అన్నారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ...

*యాదగిరిగుట్ట జూన్ 1 (ప్రభాతవార్త):*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి పోటెత్తిన భక్తులు ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు కొండపైన నిత్య కళ్యాణం మరియు కొండ కింద సత్యనారాయణ వ్రత మండపము పుష్కరిణి కళ్యాణకట్ట ప్రాంతాలలో భక్తులతో నిండిపోయాయి స్వామివారి సర్వదర్శనానికి



సుమారు రెండు నుంచి మూడు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పట్టింది కొండపైన ఆలయ పురవీధులు



భక్తులతో కిటకిటలాడాయి ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు...

# సాంప్రదాయంగా ప్రారంభమైన ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు.

*రాజాపేట, జూన్ 1 (ప్రభాతవార్త)*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని మహిమాన్విత శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం గ్రామ దేవత పోచమ్మ తల్లికి ఆరాధన తో శ్రీకారం చుట్టారు. భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఉదయం శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి ఆరాధనతో కార్యక్రమాలు మొదలయ్యాయి. సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విక్ వరణం, మృత్స్య గ్రహణం, అంకురార్పణ,



ఆరగింపు కార్యక్రమాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణతో మొదటి రోజు కార్యక్రమాలు ముగిశాయి. రెండవ రోజు సోమవారం ఉదయం 6 గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయ సభ్యులు తెలిపారు. ఉదయం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర భజన మండలి వారిచే భజన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వల్లకాటి బాబురావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగనున్నాయి. నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాల సందర్భంగా ఆలయం వచ్చని తోరణాలు విద్యుత్తు దీపాలు పూలమాలలతో అందంగా అలంకరించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాలతో పాటు వివిధ జిల్లాల భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి రావాలి



*రాజాపేట, జూన్ 1 (ప్రభాతవార్త)*

తిరుమలపూర్ లో 6న, నిర్వహించే ముఖ్యమంత్రి సభకు మండలం నుంచి కార్యకర్తలు భారీగా తరలిరావాలని డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే 1500 కోట్ల తో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో భారీ బహిరంగ సభకు రాజాపేట మండలం నుంచి అత్యధికంగా పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోత్ విఠల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్, పాండవుల బసవరాజు గౌడ్, శ్రీకాంత్, జనగామ ఉపేందర్ రెడ్డి, ఐలయ్య, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అన్ని బ్యాచ్ లకు ఆదర్శంగా ఉంటామన్న విద్యార్థులు



*రాజాపేట, జూన్ 1 (ప్రభాతవార్త)*

అన్ని బ్యాచ్ లకు ఆదర్శంగా ఉండేలా కార్యక్రమాలను ఎల్లకాలం కొనసాగిస్తామని నమిల ఉన్నత పాఠశాల 1995 96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు. ఆదివారం యాదగిరిగుట్టలోని గౌతమి మోడల్ స్కూల్ లో ప్రత్యేకంగా సమావేశమైన పాఠశాల పూర్వ విద్యార్థులు పలు నిర్ణయాలు తీసుకొని ముందుకెళ్ల నున్నట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం మే నెలలో సమావేశం ఏర్పాటు చేసుకొను న్నట్లు ,ఒకే కుటుంబంలా కొనసాగుతూ శుభ, అశుభ కార్యక్రమాల్లో పాల్గొన నున్నట్లు చెప్పారు. తోటి మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తూ, చదువు కున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించనున్నట్లు చెప్పారు. బ్యాచ్ ఐక్యత కోసం శ్రమిస్తున్న బండి ఉపేందర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసి రెడ్డి శోభ, జీడిపల్లి సుజాత, కల్లూరి రాజమణి, నంగునూరు శ్రీలత, బోజు స్వప్న, మేక రాంరెడ్డి, చాంద్ పాషా, చింతకింది కర్ణాకర్, పిడిశెట్టి వెంకటేశం, బండి ఉపేందర్ పాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# యాదగిరి గుట్ట వార్త



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త)*

జూన్ 3 నుండి 20వ తేదీ వరకు కొత్త భూభారతి చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ నాయక్ తెలిపారు.

ఈనెల 3న నాగాయపల్లి, గోపాలపురం, 4న కొండాపురం, శ్రీనివాసపురం, 5న వాసాలమర్రి, తిరుమలాపురం, 9న మాదాపురం, చిన్న లక్ష్మాపురం, 10న తుర్కపల్లి, మల్కాపూర్, 11న కోమటికుంట, వెంకటాపూర్, దత్తాయిపల్లి ,12న ఇబ్రహీంపురం, కోనాపురం, 13న వేల్పు పల్లి, ధర్మారం ,16న రుస్తాపురం, 17న గంధ మల్ల, 18న వీరారెడ్డి పల్లి, 19న ములకలపల్లి ,20 న పల్లె పహాడ్ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కాని భూ సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సులో పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## పద్మశ్రీ మల్లేశం కు ఘన సన్మానం



*ఆలేరు, జూన్ 1 (ప్రభాతవార్త)*

మల్లేశం సినిమాకు గద్దర్ చలనచిత్ర అవార్డు లో ఉత్తమ మూడవ చలనచిత్రంగా ఎంపిక అయినందున ఆలేరు పట్టణ కేంద్రంలో పద్మశ్రీ చింతకింది మల్లేశంను పద్మశాలి కులస్తులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సినిమా ఒక వ్యక్తి ప్రయాణమే కాదు ఇది మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయం బతుకు పోరాటం ఈ అవార్డు మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ శ్రమకు అందిన గౌరవమని అన్నారు ఈ కార్యక్రమంలో బడుగు జహంగీర్, రచ్చ హనుమంతు, చింతకింది ప్రకాష్, చింతకింది మార్కండేయ, దూడం లక్ష్మీ నారాయణ, ఎలగందుల స్వామి, గాడి పెల్లి రమేష్, శ్రీరాముల శ్రీనివాస్, అమృతం నరసింహులు, దాసి సతీష్, మెరుగు శ్రీధర్, గట్టు రాజు, ఎలగందుల సిద్దులు, చింతకింది గిరిప్రసాద్, భోగ రమేష్, చెన్న ఎల్లయ్య, మహేశ్వరం ఆంజనేయులు, నారాయణ వెంకటేష్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కురుమ,సంఘం అధ్యక్షులుగా కదూరి శ్రీనివాస్ ఎన్నిక



*మోటకొండూర్ జూన్ 1 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో ఆదివారం కురుమ,గొల్ల సంఘం ఎన్నిక నిర్వహించారు అధ్యక్షులుగా కదూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నోముల రమేష్, ప్రధాన కార్యదర్శి గా కర్రె శ్రీనివాస్ , కోశాదాకారి గా చౌట ఏసుకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా కాదూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలకు సహకరించిన కురుమ, గొల్ల సంఘం సభ్యులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో పెద్దకుర్మ, పెద్ద గొల్ల, పూజారి, కుల పెద్దలు కుల సభ్యులు అందరు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ముఖ్య అతిథి సందేశం అంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం చేస్తారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల పంపిణీ అనంతరం



ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానిస్తారు. ఆ తర్వాత స్టాల్స్ పరిశీలిస్తారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# భట్టుపల్లి శ్రీనివాస్ ఆశలను ఆదర్శంగా తీసుకోవాలి

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్**

భువనగిరి రూరల్ జూన్ 01 ప్రభాతవార్త

:అమరజీవి బట్టుపల్లి శ్రీనివాస్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరై మాట్లాడుతూ ఆయన ఆశలను ముందు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బట్టుపల్లి శ్రీనివాస్ విద్యార్థి దశ నుండి ఉద్యమాల పట్ల ఆకర్షితులై విద్యార్థి నాయకుడిగా, కార్మిక నాయకునిగా, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా పట్టణంలో ఉన్నటువంటి పీడిత ప్రజల హక్కుల కోసం పేదల ఇంటి స్థలాల కోసం పోరాటాలు చేసిన ఆయన ఆశయ సాధన కోసం సి పి ఐ ఎం పట్టణ కమిటీ పనిచేయాలని అన్నారు. కౌన్సిలర్ గా ఎన్నికైన కార్మిక సమస్యల కోసం గ్రామీణ వ్యవసాయ కార్మికుల హక్కులకై, స్థానిక సమస్యలపై సుదీర్ఘమైన పోరాటాలు చేసి పట్టణంలోని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు, నిరాహార దీక్ష సైతం చేశారని, అందులో భాగంగానే సింగన్నగూడెం, హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీలలో ఇంటి పట్టాలను అమర



నిరాహార దీక్ష చేసి సాధించరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, దాసరి పాండు బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, సిర్పాంగి స్వామి, ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, జూన్ 1 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో రాజగోపాల్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. స్థానిక ఆస్పత్రిలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి పేద ప్రజలకు దేవుడని, ఎంతో మందికి కూడు, గూడు కల్పించిన నాయకుడని, పేదలకు చేసిన సేవలను కొనియాడారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్‌రెడ్డికి యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి, మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మంత్రి పదవి వరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, మొగుదాల రమేష్, కాంసెట్టి చంద్రశేఖర్, వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహ, ఉప్పు భద్రయ్య, బొంగు జంగయ్యగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, బాబా షరీఫ్, బత్తుల విప్లవ్‌కుమార్, దేవ రాజు, రాజేందర్, పాక చిరంజీవి, కంచరకుంట్ల రాంరెడ్డి, జానీ, వెంకటేశం, అజయ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు బండ్రు, జక్కలి

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 1 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం ఆయనను మునుగోడు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## వృద్ధులకు పండ్లు పంపిణీ



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పుట్టినరోజు సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణంలో అనాథ వృద్ధుల ఆశ్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు ఎస్‌కె.సమ్మద్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేసి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్ ,యానాల రాంరెడ్డి ,దోసపాటి కోటయ్య , ప్రజ్ఞాపురం సత్యనారాయణ, రహీం అలీ ,కరీం ఖాన్, యూనుస్ భాయ్, జిల్లా చిన్న ,సలీం, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట వార్త**

## రాష్ట్రస్థాయి పోలీసు సేవా పతకాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన ప్రతిభ అవార్డులలో భాగంగా సూర్యాపేట జిల్లాలోని నలుగురు పోలీస్ సిబ్బందికి రాష్ట్రస్థాయి పోలీస్ సేవ పత కాలు వచ్చాయి. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న పి. సాగర్ రావు, వి. వెంకటరమణ లు సేవ పత కాలకు ఎంపికయ్యారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా ఆర్ముడు పోలీసు విభాగంలో ఏ ఆర్ కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న సిహెచ్. లింగయ్య, ఎం.నాగమో హన్ లకు ఈ సేవ పత కాలు వచ్చాయి. నేడు జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో ఈ పతకాలను వారు అందుకోనున్నారు. పతకాలు వచ్చిన వారిని జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు

## ఘనంగా పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్,జూన్,01, ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు, ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేశారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తున్నాడని తెలియజేశారు. 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు రైతులకు రుణమాఫీ, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తూ 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు 10 లక్షల రూపాయలు కార్పొరేట్ వైద్యం, పేద ప్రజలకు బుక్కెడు అన్నం పెట్టడానికి సన్న బియ్యం పథకం ఇలా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు చేపడుతున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు.నా కార్యకర్తలు అభిమానులు ఆశీర్వాదంతోనే నేడు టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం జరిగిందన్నారు. ఎవరు అధైర్య పడొద్దు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నా కార్యకర్తలకు అభిమానులకు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మాజీ, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, ఫరూక్, జ్యోతి కరుణాకర్ , భైరబోయిన శ్రీనివాస్ వెంకన్న పెద్ద ఎత్తున అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. భాస్కరరావు

భువనగిరి ,జూన్ 1 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ గా (లోకల్ బాడీ) ఏ .భాస్కర్ రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు .గతంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ గా యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట ఈవోగా బదిలీపై వెళ్లారు. ఇటీవల ఆయన బదిలీ అయ్యారు . పోస్టింగ్ కోసం వెయిటింగ్ చేస్తున్నా ఏ .భాస్కరరావును యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు సందర్భంగా శనివారం నార్కట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు ఎండీ సర్వర్ అలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి పరుశురాములుగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పట్టణకేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే కేక్ కట్‌చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పోటీలలో ప్రథమ బహు మతిని జడ్.పి.హెచ్.ఎస్‌నార్కట్‌పల్లి విద్యార్థిని నాసిరా తబస్సుమ్, ద్వితీయ బహుమతి పీవీఆర్ చేతన స్కూల్ విద్యార్థి అభిషేక్ ,తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ నార్కట్పల్లి విద్యార్థిని ఇందు గెలుచుకున్నారు. విజేతలకు మెడల్స్ ,జ్ఞాపికలను, పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు కన్సోలేషన్



బహుమతులను అందజేశారు. కార్య క్రమంలో నార్కట్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ,పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ ,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన సామాజిక కార్యకర్త పి ఎల్ వి ఎండి మహమ్మద్ అలీ, ఉదయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానంతో అభిమానం చాటుకున్న భూపాల్ రెడ్డి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1



తన అభిమాన నాయకుడు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి ఆదివారం రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కోమటిరెడ్డి సోదరుల గౌరవార్థం ఏదైనా చేస్తామని అన్నారు. వారి ముందుచూపుతోనే నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.

## భూనిర్వాసితులకు చెక్కు పంపిణీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1



ఉదయ సముద్రం భూసేకరణలో భూమి నిర్వాసితులు అయిన నెమ్మాని గ్రామం రైతులకు ఆదివారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో మరియు ఎస్ డి సి యూనిట్ 2 నల్గొండ వారి చేతుల మీదుగా రైతులకు చెక్కుల పంపిణీ చేశారు. భూసేకరణ పూర్తయితే ప్రెజెక్టు పనులు త్వరలో పూర్తి అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డిఒ వై అశోక్ రెడ్డి, ఎస్‌డిసి యునిట్ 2 నల్లగొండ జి వెంకటేశ్వర్లు ఎల్ వెంకటేశ్వర్ రావ్ తహసిల్దార్ నార్కెట్ పల్లి, కె.వి తరుణ్ ఆర్ఐ, ఎస్. రాజు స్పెషల్ ఆర్ ఐ నల్గొండ, ఏం ఆంజనేయులు, కే రాజశేఖర్, టి రాఘవేంద్ర ఏఈఈ, నెమ్మాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజగోపాల్‌రెడ్డి,వేముల వీరేశం జన్మదిన వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1



నియోజకవర్గ ప్రియతమ నాయకులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల జన్మదిన వేడుకలు ఆదివారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా శివాలయం వద్ద కేక్ కటింగ్ చేసే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దం పశుపతి మాజీ చెరువు డైరెక్టర్ ,మాజీ సర్పంచ్ నూకల శంకర్ ,పల్లి ఆంజనేయులు, తండ సైదులు, చెరుకు నాగరాజు, ఒరుగంటి రాములు, మెడమైన కళ్యాణ్, రవి, ఒరుగంటి మహేష్, బొంగు నరేష్ ,పర్లవరణ లింగయ్య తదితర కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షునిగా రమేష్

ఇల్లంతకుంట,ప్రభాతవారం

మండలములోని రహీంఖాన్ పేట గ్రామ పరిధిలో గల ఎర్ర నర్సు పల్లె కురుమ సంఘం అధ్యక్షుణ్ణి ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా రమేష్ ను సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా తొత్తుల్ల ఎల్లయ్య, కోశాధికారిగా తొత్తుల్ల ఐలయ్య ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యేల జన్మదిన వేడుకలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1

నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల జన్మదిన వేడుకలను ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని కొనియాడుతూ మున్ముందు మరిన్ని ఉన్నత పదవులను పజాసేవలో చురుకుగా పాల్గొనే శక్తి సామర్థ్యాలను భగవంతుడు వారికి ప్రసాదించాలని ఉషయ్య కోరుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, రాధారపు భిక్షపతి విజయలక్ష్మి, అచ్చాలు, సమ్మద్, సర్వర్, దోనపాటి ప్రసాద్, నట్టు సత్తయ్య, చల్లా వాసుదేవ్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయకుల జన్మదిన వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1

మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుట్టినరోజు సందర్భంగా ఔరవాణి గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలం రవీందర్ రెడ్డి, నడిగోటి శేఖర్, ముక్కాముల నాగరాజు మరియు సింగం నర్సింహ, కదారి రాజు, ముక్కాముల సైదులు, ముత్యాలు మైపాల్, నర్సింహ చారి, రాములు, జక్కలి గణేష్, ముక్కాముల గణేష్, టిల్లు, శంకర్, నారబోయిన శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.



## మాజీ వార్డు సభ్యునికి ఘన నివాళి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 1



మాజీ వార్డు మెంబర్ ఎనమల్ల శ్రీను ప్రమాదవశాత్తు మృతిచెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జెరిపోతుల భరత్ ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, బోడ శంకర్, మాదాసు నరేష్, కట్ట కిరణ్, మాదాసు విజయ్ కుమార్, నాగరాజు, మంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిరక్ష్యంతో ఆగిన బ్రిడ్జి నిర్మాణ పనులు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

అధికారుల నిరక్ష్యంతో బ్రిడ్జి నిర్మాణం పనులు రెండు సంవత్సరాలుగా ఆగిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రెండు సంవత్సరాల క్రితం చీర్లవంచ,వల్లంపట్ల మధ్యలో అదనపు టీఎంసీ కోసం నిర్మించిన కెనాల్ ను సందర్శించి ఆగిన బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూఇల్లంతకుంట మండల పరిధిలోని 10 గ్రామాలు ఇదే కెనాల్ నుండి సిరిసిల్ల జిల్లాకు రావడం జరుగుతుంది అని అన్నారు.

# వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో మేనేజర్ ముసుగులో అక్రమాలు

ప్రభాత వార్తా సుబేదారి:
గోలి గోపాల్ రెడ్డి అనే వ్యక్తి 2015 సం.లో వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో అప్పటి జాయింట్ సెక్రెటరీ గారి ద్వారా నేను దానికి మేనేజర్ గా జాయిన్ అయినాడు, ఎలాగైనా సులబంగా డబ్బులు సమపాదించాలని నిర్ణయించుకొని, ఎవరైనా క్లబ్ లో మెంబర్ షిప్ కొరకు క్లబ్ వస్తే వారికి క్లబ్ ఎంట్రీ ఫీజు రూ.1,40,000/వుంటుంది అని చెప్పడం తో వారు జాయిన్ కావడానికి వస్తే వారి వద్ద నుండి జాయినింగ్ ఫీజు తీసుకొని వారికి ఒక ఐడి కార్డ్ ను ఇచ్చేవాడు, కానీ వారి వివరాలు మాత్రం క్లబ్ మినట్స్ బుక్ లో ఎంట్రీ చేసే వాడు కాదు. అట్టి డబ్బులను స్వంత అవసరాలకు వాడుకునేవాడు, ఇలా మొత్తంగా కలిపి సుమారు రూ.1,30,00,000/ ల వరకు తీసుకొని వాటిని క్లబ్ అకౌంటు లో కట్టలేదు. అదే విదంగా 2019 సం.లో అప్పటి జాయింట్ సెక్రెటరీ అయిన చెరుకు వెంకట రాజీరెడ్డి కూడా సుమారు కొంత మంది వ్యక్తులను క్లబ్ లో జాయిన్ కావడానికి తీసుకొని వచ్చి, అందులోని ముగ్గరికి సంబంధించిన డబ్బులు 4,20,000/ డబ్బులను గోలి గోపాల్ రెడ్డి ఇవ్వగా వాటిని కూడా క్లబ్ అకౌంటు లో కట్టకుండా వాడుకున్నాడు. అలాగే సదరు అలాగే చెరుకు వెంకట రాజిరెడ్డి మిగతా వారి వద్ద నుండి తీసుకున్న డబ్బులు సుమారు రూ.60,00,000/ ల వరకు తన స్వంత అవసరాలకు వాడుకొన్నాడు.అట్టి సమయం లో గోలి గోపాల్ రెడ్డి కి క్లబ్ లో షటిల్ బాయ్ గా పని చేసే పొడిశెట్టి రవీందర్ పరిచయం కావడంతో అతనికి కూడా ఎవరైనా క్లబ్ లో జాయిన్ కావడానికి వుంటే తీసుకరా కమిషన్ ఇస్తాను అని చెప్పగా అతను ఏడుగురు వ్యక్తులను తీసుకరావడంతో వారి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,50,000/ రూపాయలు ఎంట్రీ ఫ్రీ గా తీసుకొని వారికి ఐడి కార్డ్స్ ఇచ్చినాడు. ఆ తరువాత కూడా మరో ఏడుగురు మందిని తీసుకొని రాగా వారి ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 2,00,000/ తీసుకొని వారికి ఐడి కార్డ్స్ ఇచ్చినాడు,. వారి వద్ద తీసుకున్న డబ్బులను క్లబ్ అకౌంటు లో కట్టకుండా స్వంతానికి వాడుకున్నాడు. అట్టి డబ్బుల లో నుండి సదరు పొడిశెట్టి రవీందర్ కు పలు ధపాలుగా కలిపి రూ. 10,00,000/ ల వరకు యిచ్చినాడు. ఈ విషయం క్లబ్ బార్ లో పనిచేసే శ్రీనివాసు కు తెలియడంతో అతడిని కూడా కొంత మందిని తీసుకొస్తే, అతనికి కూడా కొంత కమిషన్ ఇస్తాము అని గోలి గోపాల్ రెడ్డి రాజీ రెడ్డి మరియు రవీందర్ లము కలిసి శ్రీనివాసు కు ఆశ చూపినారు. అందుకు మేము శ్రీనివాసు కు రూ.10,00000/ రూపాయలు ఇస్తాము అని చెప్పి, తరువాత ముగ్గురు మాట మార్చి డబ్బులు ఎక్కడివి, ఇచ్చేదే లేదు ఏమి చేసుకుంటావో చేసుకో అని చెప్పడంతో, అతను తేదీ, 18.04.2024 రోజున సాయంత్రము క్లబ్ లో మొదటి అంతస్తు లో నవారు పట్టి తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని చనిపోయినాడు మరియు అతని చావు కి కారణము గోలి గోపాల్ రెడ్డి మరియు రాజ్ రెడ్డి, రవీందర్ అనే వీడియో తన కొడుకు సెల్ కు పంపినాడు, ఆ విషయం లో సుబేదారి స్టేషన్ లో కేసు నమోదు అయినది. ఆ తరువాత క్లబ్ లో కమిటీ వేసి విచారణ చేయగా సదరు గోలి గోపాల్ రెడ్డి సుమారు రూ. 1,30,00,000/, అలాగే చెరుకు వెంకట రాజిరెడ్డి సుమారు రూ. 60,00,000/ మరియు పొడిశెట్టి రవీందర్ సుమారు రూ.10,00,000/, క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నట్టుగా క్లబ్ కమిటీ నివేదిక సమర్పించినది. ఈ ముగ్గురు కుమ్మక్కు అయ్యి మొత్తంగాను రూ.2,00,00,000/ క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నారు.వీరు సుమారు 145 సభ్యులకు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్నారు.ఇట్టి విషయం లో వారి మీద సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినదని తెల్చి వారు ముగ్గరు కలిసి క్లబ్ వాళ్ళతో మాట్లాడుకుండామని ఆఫీసర్ క్లబ్ కి రావడం లో, సుబేదారి పోలీస్ వారు వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసు దర్యాప్తు లో ప్రతిభ కనబరిచనిన ఎస్సై రామరావు, ఏఎస్ఐవెంకటేశ్వర రావు, శ్రీనివాస స్వామి, రోషన్ అల్, ఉమేశ్ మరియు దేవేందర్ లను అభినందించిన సుబేదారి సిఐ పి. సత్యనారాయణ రెడ్డి.



# బాపూజీని జాతిపితగా ప్రకటించాలి

## పోప అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్

పరకాల జూన్ 1 (ప్రభాత వార్త)
తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అన్ని తానై ముందు నిలిచిన నిక్కార్సైన తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలని పరకాల పోప అధ్యక్షుడు డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణ ఉన్నంతవరకు పోరాడిన బాపూజీని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జాతిపితగా గౌరవించాలని ఆయన కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బాపూజీ భావజాల వ్యాప్తి కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించాలని ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం పరకాలలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పోస్టర్లు కరపత్రాలను డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ మెండు.రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వర్రప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో, ఆ తర్వాత హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో ముందు నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తెలంగాణ వాది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణం ఉన్నంతవరకు పోరాడి తన ఇంటిని ఆస్తులను ఉద్యమానికి త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు ప్రభుత్వం ఆయనను గుర్తించి అధికారికంగా తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాజేశ్వర ప్రసాద్ కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బాపూజీకి భారతరత్న ప్రకటించాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని దయాకర్, దాసరి బిక్షపతి, పద్మశాలి ఫైనాన్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల అశోక్ తౌటమ్ మధుసూదన్, పద్మశాలి ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు మెరుగు శ్రీనివాస్, దార్న కుమారస్వామి, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు కుమారస్వామి, పెగడ సంపత్, చల్లా లక్ష్మణ్, శాయంపేట పద్మశాలి సంఘం నాయకుడు బింగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మిగులు భూములపై పట్టింపేది..!

## నిరక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు

ఐనవోలు,జూన్01,(ప్రభాతవార్త
ప్రభుత్వ మిగులు ఇండ్ల స్థలాల భూములు కబ్జాకు గురవుతూ స్వా హ అవుతున్న విషయాన్ని పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు కరు వైంది.వివరాల్లోకి వెళితే హనుమ కొండ జిల్లా,ఐనవో లు మండలం కక్కిరాలపల్లి గ్రామం లో గత ప్రభు త్వాలు రైతుల నుంచి భూములు కొనుగోలు చేయడంతో పాటు ప్రభు త్వ భూమిని సైతం గూడు లేని ని రుపేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మిగులు భూ ములను కొందరు కబ్జాదారులు మిం గేసారని ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురి తమైన విషయం విధితమే.వివాదాలకు నిలయంగా మారిన ప్రభు త్వ మిగులు భూములను స్వా ధీనం చేసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి భూమి కారణంగా ఓ మహిళపై దాడి జరిగి ఆసుపత్రి పాలైంది.కాగా పోలీసులకు,రెవెన్యూ ,పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్న పట్టించుకోవడం లేదని బాధితులు వాపోయారు.గ్రామంలో ప్రభుత్వ మిగులు భూములు కబ్జాకు గురవు తున్నాయని సంబంధిత అధికారు లు అట్టి స్థలాలను సందర్శించిప్పటికీ స్వాధీనం చేసుకోకుండా జాప్యం చేయడంలో అంతర్యం ఏమిటని ప్రజలు పెదవివిరుస్తు న్నారు.అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే పట్టింపు లేకుండా చూ సి చూడనట్లు వ్యవహరించడం పట్ల అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ మిగులు భూములను స్వాధీన పరచుకొని ప్రజా ప్రయోజ నాల కోసం వినియోగించుకునేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ కోసం కొట్లాడినోడు కేసీఆర్

కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని తెగించినోడు మా నాయకుడు

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

జూన్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం, కేసీఆర్ది తెలంగాణ ప్రజలది పేగుబంధం విడదీయలేని అనుబంధం అని అన్నారు.సకల జనులను ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడిన మహానాయకుడు కేసీఆర్. 14 ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన యోధుడు కేసీఆర్, సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన గొప్ప పరిపాలన దక్షుడు కేసీఆర్ అని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చింది. కానీ ఈ 18 నెలల కాలంలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదు, కాంగ్రెస్ హామీలు అన్ని అమలు చేసే వరకు పోరాడుతాం, కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోంది...తెలంగాణకు ద్రోహం చేసింది, దగా చేసింది కాంగ్రెస్ పార్టీ, ప్రజలందరు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.గాంధీ, అంబేద్కర్ మార్గాల్లో నాడు ఉద్యమాన్ని, ఆ తరువాత ప్రభుత్వాన్ని కేసీఆర్ నడిపారు.కేసీఆర్ హయాంలో సంక్షేమం అభివృద్ధి రెండే ఆజెండాగా ముందుకుపోవడం జరిగింది.బీజేపీ పార్టీ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది, బీజేపీ 10 ఏండ్ల పాలనలో ఏ నాడు ప్రత్యేక నిధులు మంజూరు చేసిన పాపాన పోలేదు, తెలంగాణను దగా చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు.విభజన చట్టంలోని హామీలను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా తుంగలో తొక్కింది, 8 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణకు తెచ్చిన నిధులు ఏమీ లేవు, కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు తెలంగాణ ప్రజలను మోసం చేశాయి, దగా చేశాయి అని అన్నారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, నల్లా స్వరూప రాణి రెడ్డి, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు పత్తి సంపత్ రెడ్డి, వీరేందర్, పుల్లయ్య, నవీన్, యాకుబ్, రఘు, చాగంటి రమేష్, బచ్చు అనిల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

# దోస్త్ తొలివిడతలో అడ్మిషన్ పొందిన విద్యార్థినుల సెల్ఫ్ రిపోర్టింగ్ చివరి తేదీ జూన్ 6

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 1 :
స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల(స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో దోస్త్ 2025 డిగ్రీ అడ్మిషన్స్ కు సంబంధించి మొదటి విడతలో సీటు పొందిన ప్రతి ఒక్క విద్యార్థిని జూన్ 6వ తారీకు లోపు విధిగా సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ బి చంద్రమౌళి కోరారు.రెండవ విడతలో అప్లై చేసుకోవాలనుకునే వారికి చివరి తేదీ 8 జూన్ అని తెలిపారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులు డిగ్రీలో అడ్మిషన్ పొందాలి అంటే తప్పనిసరిగా దోస్తు ద్వారానే అడ్మిషన్ తీసుకోవాల్సి ఉందిగా సూచించారు.పింగిళి ప్రభుత్వ కళాశాల (అటానమస్) ముఖ్యంగా రాష్ట్రంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాలలో పింగిళి కళాశాల ఒకటని, ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉండే కొత్త కోర్స్ లను కూడా ఈ సంవత్సరం కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.కళాశాలలో అన్ని అర్హతలు ఉన్నటువంటి అధ్యాపకులచే బోధన జరుగుతుందని మరియు ఎన్ సి సి, స్పోర్ట్స్ ఎన్ యస్ యస్ మొదలగు అన్ని రంగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థినులకు నైపుణ్యలను నేర్పించడం కళాశాల యొక్క ముఖ్య ఉద్దేశం. కాబట్టి ఇంటర్ పాస్ అయినా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహిళలు, విద్యార్థినిల రక్షణకు అధిక ప్రాధాన్యత

## వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మహిళలు, బాలికల, విద్యార్థునిల రక్షణకు సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారి రక్షణలో అనుక్షణం పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ ఫోన్స్ అందుబాటులో ఉండడం వల్ల సోషల్ మీడియా ప్రభావం యువత పై అధిక ఉన్నది, దీని ద్వారా మంచిని నేర్చుకోవాలి తప్ప చెడు మార్గంలోకి, చెడు ఆలోచనలోకి వెళ్ళవద్దని అని కోరారు. 18 సంవత్సరాల లోపు వారిపై వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మహిళలు, విద్యార్థినిల రక్షణలో పోలీస్ శాఖ షీ టీమ్స్, కళా బృందాలతో విద్యాసంస్థల్లో, కాలనీలలో, రద్దీ ప్రాంతాలలో మహిళల రక్షణలో నూతన చట్టాలు, జైలు శిక్షలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, బస్టాండులు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలు, షాపింగ్ మాల్స్ సినిమా థియేటర్స్ మొదలగు ప్రాంతాలలో ఆగతాయిలపై నిఘా ఉంచామని అన్నారు. మహిళలను



గౌరవించడం సాంప్రదాయమని సమాజంలో మహిళల పురోగతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి, మహిళల పట్ల వేధింపులకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. పోక్సో కేసులలో కఠినమైన జైలు శిక్షలు పడతాయి అని తెలిపారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా చదువుకోవడంపై దృష్టి పెట్టాలని బాగా చదువుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని వారిని గమనించాలి అని ఏమైనా తప్పుడు మార్గంలోకి వెళుతున్నట్లయితే వారిని కౌన్సిలింగ్ ద్వారా సన్మార్గంలోకి తీసుకురావాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యాసంస్థల్లో ఆయా యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ సహకారంతో విద్యాసంస్థల్లో యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ పోలీసు షీ టీం బృందాలు రద్దీ ప్రాంతాలలో బస్టాండ్ కళాశాల నందు నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎవరు కూడా మహిళలను విద్యార్థులను వేధింపులకు గురి చేయకుండా ఉండాలని కోరారు.

# శ్రీ స్వామి వారి సేవలో ఆంధ్రప్రదేశ్ హై కోర్టు జడ్జి

భువనగిరి, జూన్ 1 (ప్రభాతవార్త



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జే. సుబ్బారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో సాంప్రదాయ దుస్తులతో స్వామివారిని దర్శించుకోగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధానాలయంలోని స్వయంభులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోగా ఆలయ అర్చక స్వాములు గోత్రనామార్చనలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చన మూర్తులను దర్శించుకున్నారు. వేద ఆశీర్వచన మంటపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో వెంకట్రావు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# బుద్ధవనం సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు

నాగార్జునసాగర్ (ప్రభాతవార్త జూన్ 1






నాగార్జునసాగర్ బుద్ధ వ్ననను థాయిలాండ్ దేశపు బౌద్ధ బిక్షువులు అంతర్జాతీయ నటులు, సిద్ధార్థ గౌతమ పాత్రధారి గగన్ మాలిక్ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనం మహా స్తూపంలో 2022 నవంబర్ 29వ తేదీన బుద్ధుని ధాతువులను ఇండోనేషియా దేశం నుంచి తీసుకువచ్చి బహుకరించిన మహాభాగ్యం గగన్ మాలికే దక్కుతుంది. మరల ఆదివారం నాడు థాయిలాండ్ చెందిన బౌద్ధ బిక్షువులు గుల్బర్గా ను సందర్శించిన అనంతరం వారితో పాటు కలిసి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ పాదాలు వద్ద పుష్పాంజలు ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాత కవనం,ధ్యానవనం,స్థూపవనాలను సందర్శించి మహాస్తుభంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. వీరితోపాటు బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, బుద్ధ వనం మేనేజర్( ఆర్ట్ మరియు ప్రమోషన్స్), స్థపతి శ్యాంసుందర్రావు తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీచెన్నకేశవస్వామి ప్రతిష్ట మహోత్సవములు ప్రారంభం

మేళ్లచెరువు జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వా మివారి నూతన దేవాలయంలో పునః ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమాలు, గోమాత పూజ, శ్రీవిశ్వక్సేన ఆరాధన, కలశ స్థాపనతో అంగరంగ





వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ట మహోత్సవములు, గోమాత పూజ,శ్రీవిఘ్నేశ్వరపూజ, కలశస్థాపనతో అత యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా భగవత్ ప్రార్థన, సాత్వికత్యా గం, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన ప్రాసన, అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తుపూజ, అకల్మష హోమం, పంచగవ యమార్జన, యాగశిలాశుద్ధి, బలిహరణ, యాగశాలప్రవేశం, శోభాయాత్ర, అజప్రదీపారాధన, సర్వదేవార్చన, పంచగవ్వ ఆరాధన, రుత్విగ్వరణం, రక్షాబంధనం, ఆచార్యయజమాన్యదీక్షాధారణ, మేధిలీపూజ, మృత్యు ంగ్రహణం, అంకురారోపణము, నీరాజన మంత్రపుష్పములు శా స్త్రోక్తంగా జరిగాయి.





నాభిశిల, బొడ్రాయి ప్రతిష్ట కార్య క్రమాల్లో పుణ్యా హవచనము, పంచగవ్వ ప్రా సన, రక్షాబంధనం, దీక్షాధారణ, రుత్వి గ్వరణము, యాగశాల ప్రవేశము, అఖండ స్థాపన, జప అనుష్టానములు, శోషధ స్థంభపూజ, వాస్తుపర్యగ్నికరణము, బలి ప్రదానము, జ్యోతి ర్లింగార్చన, నీరాజన మంత్రపుష్పములు శాస్రోక్తంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో సుబ్రహ్మణ్యశర్మ,బొర్రా వాసుదేవాచార్యులు,తిరునగరు శ్రీనివా సాచా ర్యుల ు,కేశవ ాచార్యులు, నర్సింహాచా ర్యులు,గోపా లచా ర్యు లు,గాయం గోపిరెడ్డి,పొనగండ్ల చినవీరారెడ్డి,భూదాటి వెంకటరెడ్డి,పత్తిపాటి నాగిరెడ్డి,పొనగండ్ల మహేంద్రరెడ్డి,పత్తిపాటి చినవీంారెడ్డి,కొండా వెంకటేశ్వర్లు,ప్రతిష్ట కమిటీల సభ్యు లు,ధర్మకర్తలు, దాతలు,గ్రామ పెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# ప్రారంభానికి సిద్ధంగా యాదగిరీషుని భక్తుల అన్నప్రసాద భవనం

## రూ. 12 కోట్లతో దాత వేగెస్నా అనంత కోటిరాజు సహకారంతో నిర్మాణం

భువనగిరి, జూన్ 1 ప్రభాతవా

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి భక్తులకు అన్నప్రసాదం అందించే పక్కా భవన నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా ఘనపవరం గ్రామానికి చెందిన మెగాస్టార్ అనంత కోటిరాజు కుటుంబం సుమారు 12 కోట్ల రూపాయలు వెచ్చించి అందమైన ఆకర్షణీయంగా ఉన్న సుందర విశాలమైన అన్నదాన భవనాన్ని శ్రీ స్వామివారికి బహుకరించి భక్తులకు సేవలు చేస్తూ తన భక్తిని చాటుకున్నారు. ఒకేసారి వెయ్యి మంది భక్తులు భోజనం చేసే విధంగా ఆధునికంగా భవన నిర్మాణం జరిగింది. దేవస్థానం కు సంబంధించిన సుమారు రెండు ఎకరాల స్థలంలో ఇట్టి అన్న ప్రసాద వితరణ కేంద్రం ఎంతో చక్కగా రూపుదిద్దుతుంది. సమీపంలో వాహనాల పార్కింగ్, గ్రీనరీ, జల ప్రసాదం ఏర్పాట్ల కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అన్న ప్రసాద భవనంలో 12 గదుల ఏర్పాటు జరగగా, సువిశాలంగా భక్తులు భోజనం చేసే హాలు నిర్మాణం జరగగా, కూర్చుని తినే విధంగా సీట్ల ఏర్పాటును దాతలు ప్రత్యేకంగా చేపట్టారు. అవసరమైన వస్తువులు కోల్డ్ స్టోరేజీలో ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక గతి నిర్మాణం కూడా జరిగింది. పర్యవేక్షణ పరిశీలన కోసం దేవస్థానం అధికారులు ఉద్యోగుల కోసం కూడా ప్రత్యేక గదుల ఏర్పాటు ఈ భవనంలో జరిగింది. ప్రస్తుతం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి మల ధారణ భక్తుల సన్నిదాన భవనంలో కొనసాగుతుంది. భవనంలో సర్దుబాటుతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఇబ్బందులు పడుతూ ఆలయ అధికారులు కొనసాగిస్తూ వస్తున్నారు. దాతల సహకారంతో నిర్మించిన శ్రీ సంత రుశ్యశృంగ అన్న ప్రసాద కేంద్రం పూర్తయి సంవత్సరం కావస్తున్నప్పటికీ పలు కారణాలవల్ల ప్రారంభం వాయిదా పడుతూ వస్తుంది. కాగా గత బ్రహ్మోత్సవాల సమయంలో, నరసింహ స్వామి జయంతి రోజున ప్రారంభించాలని చేసిన ప్రయత్నం విఫలమైంది. త్వరలోనే ఆధునిక అన్నప్రసాద కేంద్రం భవనం ప్రారంభంపై భక్తులకు అందుబాటులో రానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

